




19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

ఆదివారం 16-11-2025 పేజీలు: 21





# సీఐఐ సదస్సు సూపర్ హిట్

2వ పేజీలో

- విశాఖ లో రెండు రోజుల సమ్మిట్ అదిరింది
- ఏపీ కి పట్టిన మహర్దశ
- సీఐఐ సదస్సులో 613 ఒప్పందాలు
- 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు
- 16 లక్షల మందికిపైగా ఉద్యోగాలు
- భాగస్వామ్య సదస్సులో 5,587 మంది వ్యాపార వ్యక్తులు హాజరు
- 17 నెలల్లోనే రూ.20 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు సాధించాం

సీఎం చంద్రబాబు నాయుడు

## గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో కేంద్ర మంత్రి రామ్మోహన్




ఆదివాసీలతో కలిసి కేంద్ర మంత్రి నృత్యాలు

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖలో జరుగుతున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.

(తరువాయి 2వ పేజీలో)



## సీఐఐ సదస్సుకు భద్రత విజయవంతం



- సీపీ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో గ్రాండ్ సెక్యూస్
- 2300 పోలీసుల తో బందోబస్తు
- అతిరథమహారథులకు కట్టుదిట్టమైన భద్రత..ప్రోటో కాల్ కల్పించిన పోలీసులు
- ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతం
- వారం నుండే నగరం మొత్తం పోలీసుల గుప్పెట్లో
- విశాఖ సీపీ ను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

2వ పేజీలో

# గోమాంసం నిల్వలపై సర్కార్ సీరియస్.!


- రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం తో దృష్టి పెట్టిన ప్రభుత్వం
- స్పందించిన డిప్యూటీ సీఎం పవన్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు
- తప్పు ఎవరు చేసినా శిక్షించాలని బిజెపి డిమాండ్
- కేసు పై సమగ్ర విచారణ జరపాలని సిపికి డిప్యూటీ సీఎం ఆదేశం
- ఎఫ్ఐఆర్ వేసిన పురోగతి శూన్యం




2వ పేజీలో

## ఐ-బొమ్మ నిర్వాహకుడు విశాఖ వాసే...?

- ఐ బొమ్మ ఓటిటి లో కీలక వ్యక్తి అరెస్ట్
- పైరసీ ద్వారా వందల కోట్లు సంపాదించినట్లు నిర్ధారణ
- గతంలో ఐబొమ్మపై తెలుగు ఫిలిం యాంటీ పైరసీ టీం ఫిర్యాదు
- పోలీసులకే సవాల్ విసిరాడు 45 రోజుల్లో చిక్కాడు..!
- దీని వెనక ఇంకా ఎవరెవరున్నారనేది లోతుగా విచారిస్తున్న పోలీసులు






3 లో

# సీఐఐ సదస్సు సూపర్ హిట్

విశాఖ సిటీ, నవంబర్ 15, మేజర్‌న్యూస్: విశాఖ వేదికగా రెండు రోజులుగా జరుగుతున్న సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సులో రెండో రోజు కూడా పలు పారిశ్రామిక వెత్తల నుండి ఒప్పందాల వెల్లువ కొనసాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టువవీడని విక్రమార్కుడిలా దగ్గరుండి ఎం ఓ యు లు చేసుకున్నారు. శనివారం జరిగిన సదస్సులో సుమారు 40 ఒప్పందాలు జరిగాయి. వివిధ దేశాల నుంచి 30కి పైగా మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారు. 67 సెషన్లను ఈ రెండు రోజుల్లో నిర్వహించారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు 700కు పైగా బీటూబీ సమావేశాలు జరిగాయి. దావోస్ తరహాలో ఈ సెషన్లను నిర్వహించగలిగామన్నారు. కేవలం పెట్టుబడులు మాత్రమే కాదు ఆలోచనల్ని కూడా పరస్పరం ఈ సదస్సు ద్వారా పంచుకోగలిగామని సిఎం సంతృప్తి వెలిబుచ్చారు. వచ్చే ఏడాది కూడా పెట్టుబడుల సదస్సుకు మీరంతా హాజరు కావాలని ఆహ్వానం పలికారు. ఈ ఎం ఓ యులు వలన రూ.48,430 కోట్ల పెట్టుబడులు 94,155 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. గడచిన రెండు రోజులుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. పలు సంస్థలతో జరిగిన ఎంఓయూల కార్యక్రమానికి మంత్రులు కందుల దుర్గేష్, టీజీ భరత్, సవిత, సీఎస్ విజయానంద్ హాజరయ్యారు. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సంబంధించి రూ.1,980 కోట్ల ఒప్పందం వైద్యారోగ్యం, పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పన, పరిశ్రమలు, టెక్స్ టైల్స్, పర్యాటక రంగాల్లో 48 ఒప్పందాలు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ, హెట్రో‌డ్రగ్స్, భారత్ డైనమిక్స్ , జేకే ఏరోస్పేస్, అదాని విల్మర్, ఎన్ఎస్ టీఎల్ క్వాంటం కంప్యూటింగ్ స్టిములేటింగ్ సెంటర్, సిడాక్, పాస్కల్ తదితర సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు జరిగాయి. ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని సిఎం ఎల్జీ కెమ్ ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రంలోని కాకినాడ లేదంటే మూలపేటల్లో ఎల్జీ కెమ్ నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని సీఎం ఈ సందర్భంగా ప్రతిపాదించారు. జేఎస్‌డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్పియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్పియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. గండికోటలో అడ్వంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు యోచించాలని, అదేవిధంగా బొబ్బిలి-విజయనగరం కోటలను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై అభిప్రాయం చెప్పాలని సీఎం కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్పియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి వ్యక్యం చేశారు. ఇఫ్కో చైర్మన్ దిలీప్ ననూభాయ్ సంఘానీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై చర్చించారు. ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. పర్యాటక రంగానికి చెందిన కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని ఆ సంస్థ ప్రెసిడెంట్, సీఈవో జుర్గెన్ బైలామ్‌ను సీఎం కోరారు. విశాఖ-కాకినాడ-భీమునిపట్నం పోర్టుల నుంచి క్రూయిజ్ టూరిజం సేవలు అందించడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా క్రూయిజ్ టెర్మినల్ సౌకర్యాలు, బీచ్ టూరిజం, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌పై కోర్డెలియా క్రూయిజెస్ ఆసక్తి కనబరిచింది. రేమాండ్ గ్రూప్ ప్రాజెక్టులకు వర్చువల్ గా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రాప్తాడులో రూ.497 కోట్ల వ్యయంతో సిల్వర్ స్పార్క్ అపరెల్ మాన్యుఫాక్చరింగ్ పార్క్, అనంతపురం జిల్లా గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్ ను కియాకు దగ్గర్లోనే ఏర్పాటు చేయబోతున్నారు. అనంతపురం జిల్లా టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ ను రేమాండ్ కంపెనీ ఏర్పాటు చేస్తోంది. రాయలసీమ లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశాం. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం- ఏపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నది. రెండు మూడు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

# సీఐఐ సదస్సు బద్రత విజయవంతం..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు విజయవంతంలో విశాఖ పోలీసుల కీలకపాత్ర పోషించారు. అన్ని శాఖల సమన్వయంతో, నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో పటిష్ట బందొబస్తు మధ్య ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతముగా భద్రత కల్పించారు. నగరానికి విచ్చేసిన పలు దేశాల ప్రతినిధులు, ప్రముఖుల కోసం పోలీసు సిబ్బందితో నిరంతర నిఘాతో, అన్ని భద్రతా చర్యలు చేపట్టారు. సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు జరిగిన వేదిక పరిసర ప్రాంతాలు, సదస్సుకు విచ్చేసిన దేశ, విదేశీ ప్రతినిధులు బస చేసిన ప్రముఖ హెూటళ్ళను, నగరంలో పలు సంస్థల ప్రతినిధులు సందర్శించిన ప్రాంతాల వద్ద పూర్తి బందో బస్తు ఏర్పాట్లు చేసి ఎటువంటి ఆటంకాలు



లేకుండా సజావుగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు. సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణం వద్ద , ఎయిర్పోర్ట్ వద్ద, సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హెూటళ్ల వద్ద స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. దేశ, విదేశీ ప్రతినిధులు ప్రయాణించు మార్గాలలో రూట్ బందో బస్తులతో పాటూ వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్దా పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి ,ఆర్.ఓ.పి లను నిర్వహించారు. నగరంలో ముఖ్య ప్రాంతాలలో పికెట్స్, గార్డులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను తనిఖీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ పలు శాఖల నగర అధికారులతో పాటూ, రాష్ట్రఅధికారులతో సమావేశాలలో పాల్గొంటూ, సదస్సు జరిగిన సమయంలోనూ, ప్రతినిధులు పాల్గొన్న అన్ని



కార్యక్రమాలను, వారి భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఈ సదస్సు విజయవంతం కావడానికి కృషి చేశారు. నగరంలో పరిస్థితులకు అనుగుణంగా , ఎంతో పగడ్బంధీగా భద్రతా ఏర్పాట్లు చేసి, అనునిత్యం డ్రోన్లతో, సీసీటీవీ కెమెరాలతో, బాడీ వార్న్ కెమెరాలతో కమాండ్ అండ్ కంట్రోల్. రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ యెటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతముగా భద్రత నిర్వహించారు. సీపీ చొరవతో ఫీల్డ్ డెస్క్, ట్రాఫిక్ డెస్క్, సర్వయిలెన్స్ డెస్క్, కాన్వెయ్ డెస్క్, డ్రోన్ డెస్క్, సెక్యూరిటీ డెస్క్, సోషల్ మీడియా డెస్క్, డాకుమెంటేషన్ డెస్క్, కమ్యూనికేషన్ డెస్క్, కమాండ్ డెస్క్ లను ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు అస్త్రం యాప్ ను వినియోగించడం వంటి పలు చర్యలు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఎటువంటి అవరోధాలు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేస్తూ బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి సీప ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు. పోలీసులకు పూర్తిగా సహకరించి సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయడంలో భాగమైన నగర ప్రజలకు నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి కృతజ్ఞతలు తెలియజేసారు. సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు భద్రత నిమిత్తం నగరానికి విధులు నిర్వహించడానికి వచ్చిన పలు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది తమకు సీపీ గారు ప్రత్యేక చొరవ తీసుకొని అందించిన బస వసతుల ఏర్పాట్ల పట్ల, సమయానికి సరిపడా భోజన ఏర్పాట్ల పట్ల తమ హర్షం తెలియజేస్తూ సీపీకి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గో మాంసం అక్రమ నిల్వ కేసు పై కూటమి సర్కార్ సీరియస్..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో గో మాంసం అక్రమ రవాణా, నిల్వల కేసు విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. ఈ కేసు విషయంలో కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ స్పందించి ఈ కేసును తీసుకోవడం జరిగింది. విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తో నేరుగా మాట్లాడి ఈ కేసు సమగ్రంగా విచారణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కూడా ఈ కేసు విషయమై సీరియస్ అయ్యారు. మనోభావాలతో ముడిపడిన వ్యవహారంలో తప్పు చేసింది ఎవరైనా సరే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కేసును పూర్తిస్థాయిలో విచారించి నేరస్థులు ఎవరైనా సరే వదలకుండా వారిని కఠినంగా శిక్షించాలని చెప్పారు. ఇటీవల విశాఖలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ పకడ్బందీ ఆపరేషన్ తో విశాఖ కేంద్రంగా గోమాంసం నిల్వలు, అక్రమ రవాణా లో బండారం బయటపడింది. అనధికారిక స్లాటర్ హౌస్ నుంచి భారీ మొత్తంలో గోవు, పశుమాంసాలను సేకరించి దేశ విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో విశాఖ శివారులోని అనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్ లో సుమారు రెండు లక్షల కేజీల విలువైన పశుమాంసాన్ని విజిలెన్స్, పశుసంవర్ధక శాఖ అధికారులు సీజ్ చేశారు. గో మాంసంపై నిషేధం ఉండగా ఉల్లంఘించిన మిస్టర్ మిష్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దాని నిర్వాహకులు మహ్మద్ ఫర్హాన్, ఉమర్ శాంషీలదే కీలక పాత్రని ప్రాథమికంగా తేలినట్లు తెలుస్తోంది. ఇప్పటికేమహ్ ద్ ఫర్హాన్ ను డిఆర్ఐ అరెస్ట్ చేయగా సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు! ఈక్రమంలో లక్షల టన్నులు జంతు మాంసం ఎక్కడి నుంచి తీసుకు వస్తున్నారు? స్లాటర్ హౌస్ లు అనుమతి పొందినవా ? లేక అనధికారికంగా నడుస్తున్నాయా?. యూపీ వ్యాపారులకు లోకల్ గా సహకరిస్తున్నది ఎవరు?. అనేది కీలకంగా ఇప్పుడు మారింది. ఈ దిశగా విచారణ కోసం సెంట్రల్ జైల్లో ఉన్న మహ్మద్ ఫర్హాన్ పిటి వారెంట్ మీద అదుపులోకి తీసుకుని విచారించేందుకు చర్యలు మొదలయ్యాయి. అదే జరిగితే ఈ నెట్ వర్క్ ఛేధించడం ఈజీ అవుతుందనే అంచనాలు ఉన్నాయి.

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..

ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. కేసు పురోగతిపై విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ తో మాట్లాడిన ఉప ముఖ్య మంత్రి సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటు,బీజేపీ రాష్ట్ర నాయకత్వం కూడా స్పందించింది. తప్పు చేసింది ఎవరైనా గుర్తించి కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తోంది.

## విపక్షాల అభియోగాలు..

ఈ కేసు విషయమై విపక్ష పార్టీలు కూటమి నాయకులపై ఆరోపణలు చేస్తున్నారు. గో మాంసం అక్రమ రవాణా, నిల్వ చేస్తుంది కూటమి నాయకులకు సంబంధించిన వ్యక్తులేనని వైసిపి పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ కేసులో నిందితులను తప్పించే ప్రయత్నం జరుగుతుందని అంటున్నారు. ఈ కేసులో నిందితులు పట్టుబడినప్పటికి కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా స్పందించలేదని చెబుతున్నారు. ఈ కేసు లో అనందపురం పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎఫ్ఐఆర్ వేసి రోజులు గడుస్తున్నా ఎటువంటి పురోగతి లేదని ఇప్పుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని తమ అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు ప్రతిపక్ష నేతలు. అయితే ఇది ఇలా ఉండగా నేరుగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి కేసు పై సమగ్ర విచారణ జరపాలని విశాఖ సిపికి ఆదేశించడం జరిగింది. దీనితో సీపీ రంగంలోకి స్వయంగా దిగితే కేసులో పురోగతి కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు. ఈ కేసులో ఎలాంటి చిక్కుముడి విడుతుందో వేచి చూడాల్సి ఉంది.

# గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో కేంద్ర మంత్రి రామ్మోహన్

(మొదటి పేజీ తరువాయి)

గిరిజన ఉత్సవాల్లో ఆదివాసీలతో కలసి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నృత్యం చేశారు. అనంతరం కాసేపు గిరిజన లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీ లో అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతల్లో అనేక ఇబ్బందులు ఎదురుకున్న సంఘటనలు ఉన్నాయి. నేడు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యం లో ఏజన్సీ లో ఉన్న గిరిజనులకు బావిత్యం కల్పించారు. ప్రపంచ దేశాల్లో అరుకు కాఫీ ప్రతిష్ట ను తీసుకొచ్చి అక్కడ గిరిజనులు అన్ని దేశాలు చూసేలా చేసిన ఘనత చంద్రబాబు దే అని కొనియాడారు. భవిష్యత్తు లో ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఎటువంటి వసతులు కావాలన్న కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## రోడ్లు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కెల్ల



**ఆరిలోవ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు విష్ణుపురి కాలనీ లో జీవీఎంసీ నిధులతో జరుగుతున్న సిసి రోడ్లు పనులను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు రామకృష్ణ బాబు సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. సిసి రోడ్లను త్వరితగతన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కొండల రాజు,దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో కోటి సంతకాల సేకరణ



**ఆరిలోవ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డు రవీంద్ర నగర్ లో వైసీపీ వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో 61వ బూత్ రవీంద్ర నగర్ లో బూత్ కన్వీనర్లు సామంతుల నారాయణ రావు, హరిబాబు లతో కలసి గడప గడపకు వెళ్ళి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం తెలిపే కోటి సంతకాల సేకరణ లో భాగంగా సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, పలువురు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం ని కలసిన వీఎంఆర్డీఏ కమిషనర్



**విశాఖపట్నం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ఇటీవలే వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ తేజ్ భరత్ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సీఐఐ పెట్టుబడుల సదస్సు జరుగుతున్న ఆంధ్రా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం ప్రాంగణంలో మర్యాద పూర్వకముగా కలిశారు.

# ఆరేళ్ళ గంజాయి కేసులో ఎట్టకేలకు నిందితుడు అరెస్టు..

- **పోలీసుల వ్యూహంతో నిందితుడు కి అరదండలు**
- **మల్కాపురం సీఐ గోలాగని అప్పారావు పనితీరు భేష్**



**విశాఖ క్రైం : నవంబర్ 15 : మేజర్‌న్యూస్:** ఓ గంజాయి కేసుల ముద్దాయి పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఎట్టకేలకు అతని చిరునామా తెలుసుకొని అక్కడికి వెళ్లి అతనిని పట్టుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై స్థానికులు పోలీసులపై తిరిగి దాడులు చేయడం జరిగింది. అతను విశాఖ వచ్చినట్లు పక్కా సమాచారం తెలుసుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయి కేసులో నిందితుడిని అరెస్టు చేయడం జరిగింది. ఆరేళ్ల క్రితం కేసులో నిందితుడు నేటికీ పోలీసులకు చిక్కడం జరిగింది. ఈ కేసు కు సంబంధించిన వివరాలను మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు శనివారం మీడియాకు తెలియజేశారు. ఒడిషా రాష్ట్రం, మల్కాన్గిరి జిల్లా, కంవాడ, కరస్తాగూడ గ్రామానికి చెందిన నిందితుడు బిజే కబాసి (37) పై గంజాయి కేసు కు సంబంధించి. కోరమాండల్ కంపెనీ, సిఎస్ఓ తెర్లి తమ్మి నాయుడు ఇచ్చిన ఫిర్యాదుతో 2020 ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 12 గంటలకు పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ముద్దాయి అయినా బిజే కబాసి అతని యొక్క లారీ లో 50.200 కేజీల గంజాయిని అక్రమంగా తరలించే క్రమంలో కోరమండల్ కంపెనీలో సదరు లారీ ని లోడింగ్ నిమిత్తం కోరమండల్ నాలుగవ గేటు వద్ద పెట్టగా సెక్యూరిటీ వారికి గంజాయి తో పాటు పట్టుబడినట్లు తెలిసిందన్నారు. ముద్దాయి వెంటనే అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయాడని పేర్కొన్నారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా సదరు ముద్దాయిని తన స్వగ్రామం అయిన కరస్తాగూడ గ్రామంలో నాలుగు సార్లు పట్టుకునే ప్రయత్నం కు వెళ్ళగా అక్కడ గ్రామస్తులు పోలీస్ వారికి సహకరించకపోగా తిరిగి పోలీస్ వారిపై తిరగబడడం చేయడం వలన ఇప్పటి వరకు ముద్దాయి పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని చెప్పారు. ఆ తర్వాత విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఒరిస్సా పోలీస్ ల సహకారం తీసుకుని, గత వారం రోజులుగా మల్కాన్గిరి జిల్లా ఒరిస్సా రాష్ట్రంలో మాటువేయించి ముద్దాయి యొక్క సమాచారాన్ని సేకరించి కీలక సమాచారం రాబట్టి దానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయి మాచర్ల, పల్నాడు జిల్లాలో లారీ డ్రైవరు గా పనిచేస్తున్నట్లు తెలుసుకోగా, అదే సమయంలో ముద్దాయికి తన కుటుంబ సభ్యులు పోలీసులు తన ఇంటికి వచ్చిన సమాచారం తెలియజేయగా, ముద్దాయి భయపడి సదరు గంజాయి కేసులో ముందస్తు బెయిలు పొందడానికి ప్రయత్నాలు కొనసాగించడానికి గాజువాక జగ్గు జంక్షన్ రాగా, ముద్దాయి యొక్క ఫోన్ నెంబర్ను ట్రాక్ చేస్తూ పోలీసులు చాకచక్యంగా అతన్ని పట్టుకుని అరెస్ట్ చేసి ముద్దాయిని పై కేసులో రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీన మధ్యాహ్నం 12 :30 గంటలకు గాజువాక, చిన గంట్యాడ, జగ్గు జంక్షన్ దగ్గరలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. నేరం జరిగి ఆరు సంవత్సరాలు నుండి ముద్దాయి తప్పించుకు తిరుగుతున్నా, పట్టువీడకుండా నేరస్తుడిని వెంటాడి పట్టుకుని అరెస్ట్ చేసి జైలుకు పంపడం వలన, నేరం చేసిన వారు చట్టం నుండి ఎప్పటికీ తప్పించుకోలేదని మల్కాపురం పోలీసులు ఈ సంఘటనతో మరోసారి రుజువు చేశారని వెల్లడించారు.

# విశాఖ పోర్ట్ ను సందర్శించిన నేపాల్,రష్యా ప్రతినిధి బృందాలు




**విశాఖపట్నం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** నేపాల్ నుండి వచ్చిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం, రష్యా నుండి విచ్చేసిన వ్యాపార బృందం శనివారం విశాఖపట్నం పోర్టును సందర్శించాయి. నేపాల్ ప్రతినిధి బృందానికి నేపాల్ పరిశ్రమ, వాణిజ్యం మరియు సరఫరాల మంత్రి, అనిల్ కుమార్ సిన్హా, నాయకత్వం వహించారు. ఆయనతో పాటు బిపిన్ ఆచార్య, జాయింట్ సెక్రటరీ, పరిశ్రమ, వాణిజ్యం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ తరకరాజ్ భట్ట, అండర్ సెక్రటరీ, పరిశ్రమ, వాణిజ్యం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ కూడా ఉన్నారు. ఇక రష్యా నుండి వచ్చిన 11 మంది సభ్యుల వ్యాపార ప్రతినిధి బృందం కూడా శనివారమే పోర్టును సందర్శించారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులు నేపాల్ ప్రతినిధి బృందానికి మరియు రష్యా వ్యాపార బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు. పోర్ట్ సందర్శన సందర్భంగా ప్రతినిధి బృందాలకు పోర్టులో అందుబాటులో ఉన్న ఆధునిక మౌలిక సదుపాయాలు, సరుకు రవాణా సామర్థ్యం సామర్థ్యం, ఆధునీకరణ-యాంత్రీకరణ చర్యలు, కవర్డ్ స్టోరేజ్ సౌకర్యాలు, సోలార్ పవర్, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగించే ఎస్‌టిపి ద్వారా నీటి రీసైక్లింగ్ విధానాల గురించి వివరించారు. విశాఖపట్నం పోర్ట్ ద్వారా దిగుమతి-ఎగుమతి కార్యకలాపాలను, వ్యాపార అభివృద్ధి కి అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, పరస్పర సహకార మార్గాలపై ఇరు వర్గాలు చర్చలు జరిపారు.

# ఐ-బొమ్మ నిర్వాహకుడు విశాఖ వాసే...?

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

కేవలం సినిమా పైరసీలతోనే వందల కోట్లను ఐ బొమ్మ నిర్వాహకులు వెనకేసుకొచ్చారు. తెలుగు సినిమా ఆదాయానికి భారీగా దెబ్బ కొట్టారు. తెలుగు సినీ ఇండస్ట్రీ పెద్దలు అలాగే పలువురు నిర్మాతలు ఐ బొమ్మ వల్ల తాము చాలా నష్టపోతున్నామంటూ ఇదివరకే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుల మేరకు గతంలో ఈ వెబ్సైట్ కోసం పనిచేస్తున్న ఏజెంట్లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. బీహార్, ఉత్తరప్రదేశ్లలో ఈ నిందితులను అరెస్టు చేయడం జరిగింది. అయితే ఇటీవల ఐబొమ్మపై తెలుగు ఫిలిం యాంటీ పైరసీ టీం ఫిర్యాదు ఫిర్యాదు చేయడంతో హాయ్ బొమ్మ నిర్వాహకులను కచ్చితంగా పట్టుకొని తీర్చమంటూ పోలీసులు ప్రకటించడం జరిగింది. దీనికి ఐ బొమ్మ నిర్వాహకుల నుంచి గట్టిగా కౌంటర్ వచ్చింది. సినీ పెద్దలకు సంబంధించి చాలా సమాచారం తమ వద్ద ఉందని అది బయటపడతామంటూ బెదిరించడం జరిగింది. దమ్ముంటే తమను పట్టుకోవాలని సవాల్ విసరడం కూడా జరిగింది. అయితే పోలీసులు ఐ బొమ్మ నిర్వాహకులపై పూర్తిస్థాయిలో నిఘాపెట్టారు. వారి సవాల్ ను ఛాలెంజ్ గా తీసుకున్నారు. దేశ వ్యాప్తంగా పలు సినిమాలు, ఓటీటీ కంటెంట్లను పైరసీ చేస్తున్న ఐ-బొమ్మ నిర్వాహకుల్లో కీలక వ్యక్తి ఇమ్మడి రవిని ఎట్టకేలకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి కీలక సమాచారం రాబట్టారు. నిందితుడు ఉపయోగించిన సర్వర్లను కూడా గుర్తించారు. శుక్రవారం ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన అతడు కూకట్పల్లిలోని రెయిన్ విస్టా ఫ్లాట్లో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీబియన్ దీవుల్లో ఉంటూ.. ఐ-బొమ్మ నిర్వహిస్తున్న ఇమ్మడి రవి స్వస్థలం విశాఖగా పోలీసుల విచారణలో వెల్లడైంది. దీనితో ఒక్కసారిగా విశాఖ ఉలిక్కిపడింది..! కూకట్పల్లిలోని అపార్ట్మెంట్లో అతడి ఫ్లాట్ నుంచి హార్డ్ డిస్క్లు, కంప్యూటర్లు, కొన్ని సినిమాలకు సంబంధించిన హెచ్ఎ ప్రింట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐ-బొమ్మ వెబ్సైట్, సర్వర్ సర్వర్ నుంచి సమాచారం సేకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు అప్లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న కొన్ని సినిమాల కంటెంట్ ను హెూల్డ్ చేసినట్టు తెలుస్తుంది. పైరసీ ద్వారా కొన్నేళ్లుగా రూ.వందల కోట్లు ఇమ్మడి రవి సంపాదించినట్టుగా గుర్తించారు. ఐ-బొమ్మ కారణంగా.. సినిమా పరిశ్రమకు గత కొన్నేళ్లుగా రూ.22వేల కోట్ల నష్టం వాటిల్లిందని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మరి కొన్ని రోజుల్లో ఆ వెబ్సైట్ను కూడా క్లోజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో రెండు రోజుల పాటు దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు మీడియాకు వెల్లడిస్తామని పోలీసులు చెబుతున్నారు. ఏపీ, తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల్లో కూడా ఐ బొమ్మపై కేసులు నమోదయ్యాయి. పైరసీ నిర్వాకం మొత్తం ఇతను ఒక్కడే చేస్తున్నాడా? ఇతని వెనుక ఎవరెవరు ఉన్నారు? నెట్ వర్క్ ఎక్కడెక్కడ ఉంది? అనే అంశాలపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది.




## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**నెల్లిమర్ల, నవంబరు 15, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని నగరపంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ టి.జయరాం వెల్లడించారు. నెల్లిమర్ల పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. తడి పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నగరపంచాయతీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు, నాయకులు కాళ్ల రాజశేఖర్, బంగారు శంకరరావు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలి

## – వచ్చే వారానికి పురోగతి కనపడాలి – టెలికాన్ఫరెన్సులో ఆదేశించిన కలెక్టర్



**విజయనగరం, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు రోజువారీ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పనులు కల్పన కూడా శత శాతం జరగాలన్నారు. శనివారం ఉపాధి పనులపై టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పథక సంచాలకులు డ్వామా, ఏ.పి.డి.లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఏ.పి.ఒ.లతో మండల వారీగా కనీస వేతనాలు, పనిదినాలు, తదితర పనుల పై సమీక్షించారు. పని దినాల కల్పనలో వెనుకబడితే మండలాధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో కనీసం 1000 మంది ఉపాధి శ్రామికులకు పని కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సరాసరి వేతనం రూ. 300గా నిర్దేశించినప్పటికీ, అన్ని మండలాల్లో 300 అందడం లేదని, వచ్చే వారానికి ప్రతి మండలం లో 300 పై బడి అందేలా చూడాలని తెలిపారు.

వాతావరణం అనుకూలంగా ఉన్నందున, ఎక్కువ మంది శ్రామికులను పనులకు హాజరయ్యేలా చేసి సరాసరి వేతనం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన ఫారం పాండ్స్, కంపోస్ట్ పిట్స్, రింగ్ ట్రెంచెస్, ఫిష్ పాండ్స్ వంటి 4 రకాల పనులకు శ్రామికులను అవగాహన పరిచి, ఎక్కువ మందిని హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారం పాండ్స్ ప్లస్ అనే కొత్త సౌలభ్యాన్ని బండ్లపై పండ్ల మొక్కల పెంపకం ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చవచ్చని సూచించారు. మంజూరైన పశువుల శాలలు అన్నింటిని గ్రౌండ్ చేయాలన్నారు.

## ఫైలేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



**గుర్ల, నవంబర్15, మేజర్ న్యూస్ :** ఫైలేరియా వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారిణీ మణి సూచించారు. శుక్రవారం రాత్రి మండలంలోని గూడెం, పాలవలస గ్రామాల్లో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారిణి వై. మణి ఆధ్వర్యంలో విజయనగరం అర్బన్, రూరల్ ఫైలేరియా యూనిట్ సిబ్బంది రక్తపూతలు సేకరించారు. ఈ రెండు గ్రామాల్లోనూ గతంలో ఫైలేరియా కేసులు రావడం, గత కొన్నేళ్లుగా డియిసి సామూహిక మాత్రలు మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వ్యాధి తీవ్రతను అంచనా వేసేందుకు మరోసారి ప్రత్యేకంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు డిఎంఓ మణి తెలిపారు. 20 సంవత్సరాలు వయసు దాటిన వారికి రెండు గ్రామాల్లోనూ 600 మందికి ఈ పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు.గుర్ల, తెట్టంగి పిహెచ్‌సి వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై శాసనసభలో ప్రస్తావిస్తా : ఎమ్మెల్యే బేబినాయన



**రామభద్రపురం,నవంబర్15 (మేజర్ న్యూస్) :** మేజర్ పంచాయతీ రామభద్రపురంలో రహదారుల, కాలువలు, త్రాగునీటి సదుపాయాల సమస్యలపై శాషనసభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని బొబ్బిలి శాసనసభ్యుడు ఆర్‌వియస్‌యస్‌కే రంగారావు బేబీనాయన హామీ ఇచ్చారు. శనివారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం గ్రామీణ రహదారుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, నియోజకవర్గం పరిధిలో రహదారులన్నీ పూర్తి చేయడానికి క్రుషి చేస్తున్నామని తెలిపారు. పారాది వద్ద వంతెన తాత్కాలిక మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగానే 12 లక్షలు మంజూరు చేసారని,వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు.వంతెన శాశ్వత నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి క్రుషి చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందించేందుకు ప్రయత్నిస్తున్నే మిగులు సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రామక్రిష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్, తారాపురం సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన పూసపాటిరేగ జడ్పీ పాఠశాల విద్యార్థులు



**పూసపాటిరేగ, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష అభి యాన్, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వృత్తి విద్య నైపుణ్యం పోటీలో పూసపాటి రేగ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచారు. 10వ తరగతి విద్యార్థులు వొకేషనల్ వ్యవసాయ రంగం లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీలకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధానఉపాధ్యాయులు శ్రీమతి సౌభాగ్య లక్ష్మీ విజేతలను అభినందిస్తూ ఇలాంటి వినూత్న ప్రాజెక్టులు భవిష్యత్తు వ్యవసాయ రంగానికి మార్గదర్శకంగా నిలుస్తాయిని, విద్యార్థుల చూపిన ప్రతిభ,కృషి, ఆలోచ విధానం ప్రశంసనీయమన్నారు. శిక్షకులు కీర్తి, దామోదర రావు areophonics ద్వారా నీరు, రసాయనలు, శ్రామిక వ్యయాల తగ్గించడం వంటి ప్రయోజనాలు ఆకర్షణీయస్త్రగా నమూనా తయారు చేశారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీలకు ఎంపిక కావడంపై ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మీతో పాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షాతిరేఖలను వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరుస్తారన్న విశ్వాసాన్ని ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది వ్యక్తం చేశారు.



## గ్రామాలలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై బైండోవర్

**నెల్లిమర్ల, నవంబరు 15, మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలలో బెల్టుషాపుల ద్వారా అనధికారికంగా మద్యం విక్రయాలు చేస్తున్న 18 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈమేరకు శనివారం వారిని తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. వీరిపై ఏడాదిపాటు బైండోవర్ విధించారు. ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల పూచికత్తు తీసుకున్నారు. మళ్లీ మద్యం విక్రయాలు చేస్తే రూ.2లక్షలు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని తహశీల్దార్ హెచ్చరించారు.

# రోలు చొప్పుడిలో ట్రాన్స్‌ఫార్మర్ తస్కరణ





**పూసపాటిరేగ, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడువాడ పంచాయతీ రోలు చొప్పుడి గ్రామం సమీపంలో ఉన్న కారి చెరువు వద్ద ఉన్న పొలాలలో ట్రాన్స్ఫారంను దుండగులు శుక్రవారం అర్ధరాత్రి అపహరించుకు పోయారని రైతులు లబోదిబోమంటున్నారు. ఆ ట్రాన్సార్మ్ పరిధిలో ఉన్న వ్యవసాయ బావుల కింద వరితో పాటు అరటి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. పంటలను సాగు చేస్తున్న సమయంలో మోటార్ల ద్వారా సాగునీరు అందించాల్సి ఉండగా అర్ధరాత్రి సమయంలో దొంగలు ట్రాన్సారంను తస్కరించి అందులో ఉన్న విలువైన రాగి సిసం, విలువైన లిక్విడ్ వంటి వాటిని దొంగిలించి పైకప్పులను అక్కడే పడేశారు.

తెల్లవారిసరికి రైతులు మోటార్ల ద్వారా వ్యవసాయ సాగు చేసేందుకు ప్రయత్నించగా మోటార్లు పనిచేయకపోవడంతో అనుమానం వ్యక్తం చేసిన రైతులు ఆ ట్రాన్సారం వద్దకు వెళ్లి చూడగా ట్రాన్సారం సామాగ్రి ఎత్తుకుపోయిన విషయాన్ని చూసి రైతులు నిర్ఘాంత పోయారు. తస్కరణకు గురైన ట్రాన్సారంపై పోలీసుల తో పాటు విద్యుత్ శాఖ ఏఈకి ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**బాడంగి, నవంబర్ 15 (మేజర్ న్యూస్) :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామాల్లో పరిసరాల శుభ్రతే సంపూర్ణ ఆరోగ్యానికి ఆధారం అని ఎంపీడీవో ఎస్. రామకృష్ణ అన్నారు. మండలంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే (స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ్ దివాస్) సాస ప్రార్థనలో భాగంగా శనివారం పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలునిర్వహించారు దీనిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. చిన్నారుల్లో శుభ్రత ప్రాముఖ్యతను పెంచేందుకు ఆరోగ్య సిబ్బంది సూచనలు, ప్రాక్టికల్ డెమోలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రతి కార్యాలయం మరియు పాఠశాలలో స్త్రీ–పురుషుల కోసం వేర్వేరు పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్స్, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొని పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రలు, వెలుగు సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ కృష్ణ చైతన్య పై కేసు.. సిగ్గుచేటు....



- మరింత ఉత్సాహంగా పనిచేస్తాం
- కూటమి బెదిరింపులకు భయపడం
- నరసన్నపేట వైకాపా నేతలు

**నరసన్నపేట, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** వైద్య విద్యను అభ్యసించిన ఉన్నత విద్యావంతుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యపై పోలీసులు అక్రమ కేసు బనాయించడం సిగ్గుచేటని వైకాపా నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య గట్టిగా ప్రశ్నించి, ప్రజాక్షేత్రంలో నిలదీస్తున్నారన్నారు. దీంతో నియోజకవర్గ టిడిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైందన్నారు. ఆయన గొంతు నొక్కే ప్రయత్నం టిడిపి చేస్తోందని, ఇందులో భాగంగా పోలీసులను ప్రయోగించి అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. చైతన్య రాజకీయ జీవితంలో ఇది మొట్టమొదటి కేసు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఆయనకు పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటారన్నారు. కృష్ణచైతన్య సారథ్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై తమ పోరాటం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలు లోపించాయి అని, నరసన్నపేట పట్టణంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు పెరిగిపోయాయి అన్నారు. వాటి నియంత్రణకు పోలీసులు తీసుకున్న చర్యలు శున్యమన్నారు. వ్యాపారుల మీద గంజాయి బ్యాచ్ దాడులు చేస్తుంటే పోలీసులు ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. కృష్ణచైతన్య కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి టీడీపీ నాయకుల కళ్ళు కుట్టుకుంటున్నాయి అని అన్నారు. అందుకే ఆయనను వేధించాలి అని ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ ,మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు , మండల ఆర్.టి.ఐ. విభాగం అధ్యక్షులు దుల్ల రమణ, మండల చేనేత విభాగం అధ్యక్షుడు మానేం శివ , మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నాగవంశపు డేవిడ్,వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, సర్పంచ్ బురల్లి శంకర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాస్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు ,మాజీ ఎంపిటిసి మార్పు విజయ్ కుమార్, మండల యూత్ సభ్యులు తోట భార్గవ్ , చల్ల తాతారావు, చిట్టి రవి, మండల కార్యవర్గ సభ్యులు పెరుమాళ్ళ తవిటి నాయుడు , యళ్ళ జగన్నాథం, పులసారి అప్పన్న , మండల నాయకులు పాల్గొన్నారు.

## ఒకటొచ్చినా.. రెండొచ్చినా.. ఆపుకోవాల్సిందే

- రద్దీ ప్రాంతాలలో బయో టాయిలెట్లు ఏవి
- పలాస మెయిన్ రోడ్ లో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్



**పలాస, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** పలాస రెవెన్యూ డివిజన్ కేంద్రం మరియు మున్సిపాలిటీగా బాసిల్లుతున్న పలాస - కాశీబుగ్గ జంట పట్టణాల్లో జన సాంద్రత ఎక్కువ కలిగిన ప్రాంతాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పలాస నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ ప్రతినిత్యం పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు వచ్చే ప్రజలు నానా అగచాట్లకు గురవుతున్నారు.ప్రధానంగా పలాస రైల్వే స్టేషన్ బయట మరియు మూడు రోడ్ల జంక్షన్,శ్రీనివాస లాడ్జి జంక్షన్,ఎండిఓ కార్యాలయం జంక్షన్,పలాస ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్,ఇందిరా చౌక్ తదితర ప్రాంతాల్లో నిత్యం రద్దీగా కనిపిస్తారు.స్థానిక మున్సిపాలిటీలో కాశీబుగ్గ బస్టాండ్,పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ లో మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి.ఇవి ఎంత దూరంలో ఉన్నాయో పరిస్థితి చెప్పనలవి కాదు.మూత్ర విసర్జనకు అటు వెళ్ళలేక .. ఇటు ఆపుకోలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.జన సాంద్రత కలిగిన,రద్దీ ప్రదేశాలలో అసలు వాటి జాడే లేదు.వివిధ పనులు కోసం స్థానిక మున్సిపాలిటీ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న గాని మరుగుదొడ్లపై దృష్టి సారించడం లేదు.చిన్నారులు,మహిళల బాధలు వర్ణనాతీతం.ముఖ్యంగా మూడు రోడ్ల జంక్షన్, శ్రీనివాస లాడ్జ్ జంక్షన్,హరి శంకర్ థియేటర్ జంక్షన్,పురుషోత్తపురం జంక్షన్ లలో మరుగుదొడ్లు లేకపోవడం గమనార్హం.ఈ ప్రాంతాలలో నిత్యం జనం ఉంటారు.అలాంటి చోట కూడా మూత్ర శాలలు నిర్మించకుండా కాలయాపన చేస్తున్నారు.ప్రతి ఏడాది నంబర్ 19న ‘ ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని’ జరుపుకొంటారు.అందరూ ఆరోజు ప్రజలకు మరుగుదొడ్లు వినియోగం గురించి తెలియజేస్తారు.కానీ కార్యాచరణ మాత్రం చేయరు.ఇప్పటికైనా మున్సిపాలిటీలో పబ్లిక్ మరుగుదొడ్లు స్థానిక రైల్వే స్టేషన్ జంక్షన్,ఇతర షాపింగ్ సెంటర్స్,పబ్లిక్ పార్కులు,మార్కెట్ ప్రాంతాలు,బహిరంగ ప్రదేశాలలో బయో టాయిలెట్లు నిర్మించాలని ప్రజల కోరికను పరిగణలోకి తీసుకొని స్థానిక మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బద్రి. సీతమ్మ యాదవ్ డిమాండ్ చేస్తున్నారు.

## 21 కేజీల గంజాయితో ఇరువురు అరెస్ట్...



**నరసన్నపేట, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మడపాం టోల్గేట్ వద్ద ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన వాహన తనిఖీలలో ఒరిస్సా కు చెందిన ఇద్దరు వ్యక్తుల నుండి రెండు వేరువేరు కేసులలో సుమారు 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ ఎం శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన త్రిలోచన ముదలి 10 కేజీల బరువున్న ఎండు గంజాయిని బెంగళూరుకు తరలిస్తుండగా పోలీస్ తనిఖీలో పట్టుబడినట్టు సిఐ వెల్లడించారు. మరో కేసులో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన తపన్ కుమార్ మహంతి చెన్నైకు 11 కేజీల గంజాయిని తరలిస్తుండగా మడపాం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలలో పట్టుబడినట్లు సిఐ వెల్లడించారు. వీరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, దీంతో సంబంధం ఉన్న వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సీఐ అన్నారు. ఎస్సై దుర్గాప్రసాద్ ను పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

## సి ఐ ఐ సమ్మేట్ లో ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** సీఐఐ సమ్మెట్ లో సీఆర్డీఏ ఎలా వస్తది క్యాపిటల్ రీసెంట్ డెవలప్మెంట్ అథారిటీ అంటే మన ఫ్యూచర్ ఆంధ్రప్రదేశ్ ఎలా ఉంటది అమరావతిలో ఎలా కడతారు అనే వివరాలు ను ఆయన తెలుసుకున్నారు. ఏపీ టూరిజం వారితో ఈ సందర్బంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇప్పుడు మన సముద్ర తీరంలో ఎక్కడైనా టూరిజం డెవలప్ చేయడానికి స్కూకో డ్రైవింగ్ అని పెట్టడానికి టూరిజం వాళ్ళతో మాట్లాడే స్కోప్ అంటే ఏంటి స్కోప్ డ్రైవింగ్ ఎలా డ్రైవింగ్ ఎలా ఉంటదని ఒకసారి ఫేస్ కి పెట్టుకొని ఆయన కూడా ట్రై చేశారు దాని గురించి చర్చించారు.




## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్





**నరసన్నపేట, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ శనివారం అన్నారు. నరసన్నపేట మండలం జమ్ము ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థుల స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణపై, హ్యాండ్ వాష్ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. జమ్ము గ్రామంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ బాగుందని, పారిశుధ్య నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి గ్రామము జమ్ము గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇటీవల వర్షాలు తుఫాను కారణంగా వ్యాధుల వ్యాప్తి అధికంగా ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులకు ప్రధాన కారణమైన శుభ్రత విషయంలో రాజీ పడొద్దు అని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 40 సెకండ్లు హ్యాండ్ వాష్ సబ్బుతో చేసుకోవాలని, శరీరంతో పాటు పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దోమల వ్యాప్తి లేకుండా నీరు నిల్వలను తొలగించాలని, ఇంటింటా తడి చెత్త పొడి చెత్త సేకరణ ప్రతిరోజు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజానికి అందరూ బాధ్యత వహించాలని, ప్రతిరోజు యోగా, వ్యాయామాలు చేయాలన్నారు. తడి చెత్త పొడి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానముగా ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రెటరీ బాధ్యత వహించాలని, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలో స్పెషలాఫీసర్లు నియమించబడ్డారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ మన జీవన విధానంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ ప్రతిరోజు క్రమం తప్పకుండా నిర్వహించుకోవాలని, అధికారుల సూచనలు పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు జమ్ము గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 13 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్



పలాస నవంబర్ 15 (మేజర్ న్యూస్) అక్రమంగా 13 కిలోల గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని కాశీబుగ్గ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కాశీబుగ్గ సీఐ పి సూర్యనారాయణ శనివారం సాయంత్రం వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన రవాణా దారుడైన ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సపన్ కుమార్ బిబర్తా లగేజ్ వ్యాన్ డ్రైవర్గా పనిచేస్తూ ఉన్నాడు. సంవత్సరం క్రితం మహారాష్ట్ర కు చెందిన మరో వ్యాన్ డ్రైవర్ రవి గంగారం ను భువనేశ్వర్ లో పరిచయమయ్యాడు. అనంతరం రవి గంగారం తాను తెచ్చే గంజాయిని సపన్ కుమార్ చేరవేస్తే కిలోకు 5వేల రూపాయలు చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు.డబ్బులు వస్తాయని భావించిన సపన్ కుమార్ దీనికి అంగీకరించాడు.అనంతరం సపన్ కుమార్ వెల్డింగ్ పనుల నిమిత్తం గతంలో తన గ్రామానికి వచ్చిన పర్లాకిమిడి ప్రాంతానికి చెందిన తారక్ బారికో ను సంప్రదించాడు. తారక్ బారికో తమ గ్రామ పరిసర అడవుల్లో పండించిన గంజాయిని కిలోకు రెండు వేలు రూపాయలు చొప్పున అందజేస్తూ ఉండేవాడు. తారక్ బారికొ వద్ద నుండి గంజాయిని తీసుకున్న సపన్ కుమార్ పలుమార్లు దానిని రహస్యంగా సోలాపూర్ లో రవి గంగారం కు అందజేస్తూ వచ్చాడు.ఈ క్రమంలో 13 కిలోల గంజాయితో పర్లాకిమిడి నుంచి పలాస కు బస్సులో చేరుకున్న సపన్ కుమార్ ను రైల్వే స్టేషన్ వైపు వెళుతుండగా కాశీబుగ్గ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నామని సీఐ సూర్యనారాయణ తెలిపారు.

# వాహన ప్రమాద నివారనే లక్ష్యం - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**ఆనందపురం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గంభీరం లో వాహన సామర్థ్య పరీక్ష కేంద్రం నిర్మాణ పనులను శనివారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ (మానవ రహిత మానవ ప్రమేయం లేకుండా కెమెరాలు ఇతర సెన్సార్ల సహాయంతో వాహనదారుడు డ్రైవింగ్ పరీక్షించే ఆధునిక మార్గం) ను మంత్రి పరిశీలించారు. డ్రైవింగ్ నైపుణ్యాలను పరీక్షించుకునేందుకు వచ్చిన వాహనదారులతో కాసేపు మంత్రి ముచ్చటించారు. సెన్సార్లు, కెమెరాల పనితీరు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వాహన సామర్థ్య పరీక్షా కేంద్రాలు నిర్మాణం చేపట్టమన్నారు 16 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. గంభీరం వాహన సామర్థ్యం పరీక్ష కేంద్రం ఇప్పటికే మూడున్నర కోట్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు అత్యాధునిక సౌకర్యాలు పరిజ్ఞానంతో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే సగం జిల్లాలలో ప్రారంభించామన్నారు. పలు విద్యాసంస్థలు కార్యాలయంలో వాహన ప్రమాదాల నివారణలపై నిరంతరాయంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అత్యధికంగా 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్కులు ప్రమాదాల బాధపడుతున్నారు. మానవ తప్పిదం, కాలం చెల్లిన వాహనాలతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కాలం చెల్లిన వాహనాలపై తరచూ సంబంధిత అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టి జరిమానాన్ని ఇస్తున్నారన్నారు. రవాణా శాఖ రూపొందించిన నిబంధనలను అనుసరించి ప్రమాదాల బారిన పడకుండా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ డిటిసి ఆర్సిహెచ్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఆర్టీవో రామ్ కుమార్,సీనియర్ ఇన్స్పెక్టర్ లు వేణుగోపాలరావు, బుచ్చిరాజు, బాలాజీ రావు, ప్రకాశ్ అసిస్టెంట్ మోటార్స్ ఎం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జనజాతీయ గౌరవ్ దివస్ (జెజెజిడి)

## - 2025 రాష్ట్ర స్థాయి మెగా ఈవెంట్



**మధురవాడ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** జనజాతీయ గౌరవ్ దివస్ (జెజెజిడి- 2025 ఉత్సవాల భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ, ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (టీసీఆర్ .. టీఎం) ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా ఈవెంట్ దర్తి అబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ముగింపు వేడుకలు ఘనంగా నిర్వయించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి విశిష్ట అతిథులు పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రిబీ కింజరపు రామ్మోహన్ నాయుడు, గిరిజన సంక్షేమ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రులు, గుమ్మిడి సంధ్యారాణి, చైర్మన్, జిసిసిబీ కిడారి శ్రావణ్ కుమార్, శాసన మండలి సభ్యులుబీ శ్రీనివాసులు నాయుడు, నరసన్నపేట శాసన సభ సభ్యులు బి రమణమూర్తి, న్యూఢిల్లీబీ డైరెక్టర్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమీధా సింగ్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ, టీసీ ఆర్..టీమ్ అధికారులు, కేంద్ర-రాష్ట్ర ఉద్యోగులు, వివిధ ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారులు, అన్ని ఐటిడిఏలకు చెందిన ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు. కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, గిరిజన తెగలకు ప్రత్యేక గౌరవాన్ని ఇచ్చే విధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అమలు చేస్తున్న చర్యలను వివరించారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన టీసీఆర్ .. టీఎం బృందాన్ని అభినందించారు. సంధ్యారాణి మాట్లాడుతూ, ఆదివాసుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక కార్యక్రమాలను వివరించారు. విద్య, వైద్యం, వ్యాపార అభివృద్ధి తదితర రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు, శిక్షణలను ప్రభుత్వం సమగ్రంగా అందించి, ఆదివాసుల ఎదుగుదలకు అండగా నిలుస్తుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నేపథ్యంలో ఐటీడీఏల్లో ఐఏఎస్ అధికారులను నియమించడం ద్వారా పరిపాలనను మరింత పారదర్శకంగా, ప్రజలకు సమీపంగా మార్చిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చి, ఒక ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్‌గా నిలుపడంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసించారు. కాఫీ సాగును ప్రోత్సహిస్తూ ఆదివాసుల ఆదాయ వనరులను విస్తరించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తున్నాయని ఆమె వివరించారు. కింజరపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృద్ధికి సంబంధించిన ప్రతి కార్యక్రమానికి ఆహ్వానిస్తూ ప్రోత్సహిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉత్సవాలు గిరిజనులకే కాక, సమస్త భారత ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. చరిత్రలో కనుమరుగైన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడంలో భారత ప్రధానమంత్రి చేపట్టిన జానజాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమం ఒక చారిత్రక చర్య అని పేర్కొన్నారు. తదుపరి, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలపై సమగ్ర పరిశోధనలు చేసి వాటిని ప్రపంచానికి పరిచయం చేస్తూ వారి హక్కులను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న టీసీఆర్.. టీఎం కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాయి అని తెలియజేశారు. సమితా సింగ్, ఐఏఎస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎల్లప్పుడూ ముందంజలో నిలిచి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నందుకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.600 కోట్ల వ్యయంతో రహదారులు, గృహనిర్మాణం మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఈ రోజు ప్రధానమంత్రి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ సదా భార్గవి, ఐఏఎస్ నవంబర్ 1 నుండి ఈ రోజు వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, వాటి అమలు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిరంతర సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రామ్మోహన్ నాయుడు కి మరియు సంధ్యారాణి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎపిలో ఆలిండియా ఫుట్ బాల్ స్టేడియం నిర్మాణం

## - మంత్రి లోకేష్ తో ఎఐఎఫ్ఎఫ్ చైర్మన్ కళ్యాణ్ చౌబే భేటీ చర్చ

**విశాఖ సిటీ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో ఆలిండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ చైర్మన్ కళ్యాణ్ చౌబే సీఐఐ సదస్సులో శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటీవల డిఎస్సీ రిక్రూట్ మెంట్ లో క్రీడాకారులకు 3శాతం రిజర్వేషన్ అమలుచేశామని తెలిపారు. అమరావతిలో 12 ఎకరాల్లో ఎ ఐ ఫ్ ఫ్ ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించనున్నట్లు చౌబే ఈ సందర్భంగా ప్రకటించారు. ?గ్రాస్ రూట్స్ ఫుట్‌బాల్ సాధికారత కోసం పి.ఇ.టి.లకు ఫుట్‌బాల్ శిక్షణ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖతో ఎ ఐ ఫ్ ఫ్ భాగస్వామ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎపిలో ఫుట్‌బాల్ శిక్షకులను గ్రేడ్ చేయడం, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఎఐఎఫ్ ఎఫ్ క్రియాశీలకం వ్యవహరిస్తున్నట్లు చౌబే చెప్పారు.

# ఏ యూ సోషల్ వర్క్ విభాగంలో “స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 15, మెజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో “స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమానికి అనుగుణంగా పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావాన్ని నూరిపోసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య హరనాథ్ తెలిపారు. విద్యార్థులు సోషల్ సైన్సెస్ భవనంలో స్వచ్ఛత డ్రైవ్ నిర్వహించి చెత్త సేకరణ, వృక్షాల చుట్టూ పాదులు తీయడం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆచార్య స్వామి దాసు, డా. కోమలి సలోమి, డా. ముట్లూరి అబ్రహం, డా.జి. పుష్పలత, డా. ఆశ కిరణ్ రాజు తదితర అధ్యాపకులు మరియు ఎంఏ సోషల్ వర్క్ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. కేంద్రం ఆధ్వర్యంలో

# స్వచ్ అంధ్రప్రదేశ్ కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 15, మెజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. కేంద్రం ఆధ్వర్యంలో నేడు స్వచ్ అంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వయించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్.ఎస్.ఎస్. వాలింటీర్స్ తో కలసి విశ్వవిద్యాలయ పరిసరాలను శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫర్ డీన్ ఆచార్య ఎస్. హరనాథ్, గెస్ట్ హౌస్, శానిటేషన్ విభాగపు ప్రొఫెసర్ ఇన్ చార్జ్ ఆచార్య వి.ధనరాజు ఎన్. ఎస్. ఎస్. కేంద్రం సమన్వయకర్త ఆచార్య డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

## - విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు



**ఆరిలోవ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చుని విశాఖ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల థీమ్ అయిన వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత అనే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గల కారణాల్లో వ్యక్తిగత అశుభ్రత ఒకటి అని కోవిడ్ టైం లో కూడా వ్యక్తిగత శుభ్రత అనేది ఎంత అవసరమో అనేది మన అందరికీ తెలిసిందన్నారు. మనం మన వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ సామాజిక పరిశుభ్రతకు కృషి చేయాలి అన్నారు. నిరంతరం చేతులు, కాళ్లు శుభ్రం చేసుకోవడం వంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పై నృత్యం చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..




## స్కూటీపై గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**నర్సీపట్నం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** జిల్లా న్నత అధికారుల ఆదేశాల ప్రకారం, అనకాపల్లి జిల్లా లో గంజాయి రవాణ అరికట్టుట లో భాగంగా, నర్సీపట్నం రూరల్ సర్కిల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో, నర్సీపట్నం పోలీస్ స్టేషన్, ఎస్.ఐ పి. రాజారావు గారికి గంజాయి అక్రమ రవాణా గురించి రాబడిన నమ్మకమైన సమాచారము మీద, మధ్యవర్తులు తో పోలీసు సిబ్బంది చింతపల్లి రోడ్డులో గల నెల్లిమెట్ట జంక్షన్ వద్దకు చేరుకొని వాహనములును తనిఖీ చేయుచుండగా, చింతపల్లి ఏజెన్సీ ప్రాంతం వైపు నుండి నర్సీపట్నం వైపుగా వస్తున్న ఒక ఆసామి టీవీఎస్ జూపిటర్ స్కూటీ పై ఒక చేతి సంచితో గంజాయి తీసుకొని వస్తుండగా, ఎస్.ఐ రాజారావు వారి సిబ్బంది సహాయముతో, పారిపోవుచున్న సదరు ఆసామిని పట్టుకొని, తనతో పాటు చేతి సంచిని తనిఖీ చేయగా 02 కేజీ ల గంజాయి కలిగి ఉండడంతో వ్యక్తిని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. గంజాయి రవాణ లో దొరికిన వ్యక్తి యొక్క వివరములు ప్రథమ ముద్దాయిగా దొరికిన వ్యక్తి విజయవాడ కు చెందిన వ్యక్తి, ఇతను గంజాయి త్రాగుడుకు అలవాటు పడిన వ్యక్తి. ఇతను టీవీ-6 యూ-టూబ్ చానెల్ నిర్వహిస్తున్నాడు మరియు అంతే కాకుండా మైత్రి ఫౌండేషన్ అనే పేరు మీద పేదలకు సహాయం చేస్తాను అని ప్రచారం చేసుకుంటూ అరకు పరిసర ప్రాంతాలు లో, అక్కడ గంజాయి శాంపిల్స్ చూస్తాను అని చెప్పి కొద్ది కొద్దిగా గంజాయి ని సేకరించుకొని అందులో కొద్దిగా గంజాయి త్రాగి మిగిలిన గంజాయి ని త్రాగడానికి టీవీఎస్ జూపిటర్ స్కూటీ పై వస్తుండగా పోలీస్ వారికి పట్టుబడినాడని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు.

# నర్సీపట్నంలో 'సే నో టు డ్రగ్స్' కార్యక్రమం

**- రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నా ఉపేక్షించొదు**

**- డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపాలి**

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**

**- యువతకు ఉచితంగా ఎస్సై/కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన విజయ్**





**నర్సీపట్నం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర'లో భాగంగా నర్సీపట్నంలో నిర్వహించిన 'సే నో టు డ్రగ్స్' (మత్తు పదార్థాలకు నో చెప్పండి) అవగాహన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో డ్రగ్స్ వాడకంపై అవగాహన కల్పించేందుకు సుమారు 25 సైకిళ్లతో పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న ఈ 'అభ్యుదయం సైకిల్ యాత్ర' పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రారంభమై నర్సీపట్నం చేరుకుంది. యాత్ర బృందానికి చింతకాయల విజయ్ సాదరంగా స్వాగతం పలికి, అభినందించారు. అనంతరం వారికి అల్పాహారం అందించిన విజయ్, అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, సమాజానికి అత్యంత హానికరంగా మారిన డ్రగ్స్‌ను, ముఖ్యంగా గంజాయిని పూర్తిగా రూపుమాపాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. యువత గంజాయికి బానిసై, మత్తులో కుటుంబ సభ్యులను కూడా గుర్తించలేనంతగా ప్రవర్తించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే ప్రచారాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకొని, క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసే నేరస్థులకు కొంతమంది రాజకీయ నాయకులు ఆశ్రయం ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పోలీసులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఎవరు మా పేరు చెప్పి వచ్చినా క్షమించొద్దు, నేరుగా జైల్లో పెట్టండి" అని పోలీసులకు స్పష్టం చేశారు. ఈ విషయంలో పోలీసులకు తమ పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాల నుంచి యువతను మళ్లించడానికి ఒక ప్రణాళిక అవసరమని సూచించిన విజయ్, నిరుద్యోగ యువతను పోలీస్ ఉద్యోగాల వైపు ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. యువతకు ఉచితంగా ఎస్సై/కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని విజయ్ ప్రకటించారు. ఫిజికల్ టెస్ట్‌లకు గ్రౌండ్, బుక్స్, మాక్ ఎగ్జామ్స్‌తో సహా అన్ని ఏర్పాట్లు చేస్తానని, దీనికి పోలీస్ డిపార్ట్‌మెంట్ తరఫున శిక్షణ ఇచ్చేందుకు నిబద్ధత కలిగిన సిబ్బందిని కేటాయించాలని కోరారు. చివరగా, విద్యార్థులు పోలీసులకు భయపడకుండా, 'పోలీస్ ఫ్రెండ్లీ' వాతావరణాన్ని ఉపయోగించుకొని డ్రగ్స్ గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. 100కు కాల్ చేసి లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ కమిషనర్ జై సురేంద్ర, సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి పట్టణ జనరల్ సెక్రెటరీ లాలం మురళీకృష్ణ, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, టిడిపి పార్టీ నాయకులు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్: గ్రామీణ మహిళా సాధికారతకు ఒక 'ఆదర్శం'

**- కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్**

**- ఉద్యోగినుల చిరునవ్వులే యాజమాన్యం శ్రద్ధకు నిదర్శనం: మంత్రి**

**- ప్రపంచస్థాయి సాంకేతికత, ఆదర్శనీయ నిర్వహణపై కేంద్ర మంత్రి ప్రశంసలు**

**- టారిఫ్‌ల సమస్యలపై వివరించిన దొరస్వామి .. పరిష్కారానికి కేంద్ర మంత్రి హామీ**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి ముఖంపై కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల సంక్షేమం పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల పురోగతికి బ్రాండిక్స్ వంటి పరిశ్రమలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గనులు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీని సందర్శించారు. ఇక్కడ వివిధ వస్త్ర పరిశ్రమలలో దుస్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. తయారైన దుస్తులు ఏఏ దేశాలకు ఎగుమతి అవుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. బ్రాండిక్స్ సంస్థ కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, అలాగే చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

**- తక్కువ విద్యార్హతతో 20 వేల మందికి పైగా ఉపాధి**

ఈ సందర్భంగా, బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి సంస్థ కార్యకలాపాలను మంత్రికి వివరించారు. గ్రామీణ మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, వస్త్రాల తయారీ మరియు ఎగుమతి విధానాలు, ఉద్యోగులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. కేవలం ఏడో తరగతి వరకు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన సుమారు 20,000 మందికి పైగా మహిళలకు శిక్షణ ఇచ్చి, ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వాతావరణంలో ఉపాధి కల్పించినట్లు తెలిపారు.

**- బ్రాండిక్స్ పనితీరును ప్రసంశలతో ముంచెత్తిన కేంద్ర మంత్రి**

బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి మోహంలో కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. ఈ పరిశ్రమల్లో ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఉన్నాయని అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో ఒకే చోట 20 వేల మందికి పైగా గ్రామీణ మహిళా ఉద్యోగులు ఉపాధి పొందుతూ, తమ కుటుంబాల అభివృద్ధిలో, సమాజ ప్రగతిలో భాగస్వాములు కావడం అభినందనీయం అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. తక్కువ విద్యార్హత కలిగిన నిరుపేద మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వారిని ప్రపంచ స్థాయి బ్రాండ్‌లకు వస్త్రాలను ఎగుమతి చేయడంలో భాగస్వాములను చేయడం ఆదర్శనీయం అని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యోగులకు భోజన వసతి, వందలాది కెమెరాలు, సెక్యూరిటీతో కూడిన అత్యున్నత భద్రతా వ్యవస్థను పర్యవేక్షించడం కూడా ఆదర్శనీయమని ఆయన అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో నిరంతర పర్యవేక్షణ, పరిరక్షణతో పచ్చదనాన్ని కాపాడడం, పర్యావరణ హితమైన సాంకేతికతతో పరిశ్రమలను నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సంస్థలో సాంకేతికత వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ వల్ల ఎటువంటి వివాదాలు లేకుండా, సంస్థ మరియు ఉద్యోగులూ సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం కూడా ప్రశంసనీయం అని అన్నారు. గ్రామీణ మహిళలకు ఆసరాగా, అండగా నిలిచి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బ్రాండిక్స్ యాజమాన్యం పనితీరు, దూరదృష్టి, సేవలు



స్ఫూర్తిదాయకం అని ఆయన అభిప్రాయపడ్డారు.

**- బ్రాండిక్స్ సంస్థకు ఆదుకునేందుకు కేంద్ర మంత్రి హామీ**

ట్రంప్ అదనపు టారిఫ్‌ల కారణంగా బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి తమ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు విన్నవించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ అయిన బ్రాండిక్స్ ఇండియా, తమ ఎగుమతుల్లో 80 శాతం అమెరికాపైనే ఆధారపడివుండటంతో, ఈ టారిఫ్‌ల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు దొరస్వామి తెలిపారు. వర్క్ ఆర్డర్‌లు లేకపోవడం వల్ల నష్టాలు తలెత్తుతున్నప్పటికీ, ఉద్యోగులను తొలగించకుండానే సంస్థను నిర్వహిస్తున్నామని, అయితే కొన్ని సందర్భాలలో ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ అంశాల్లో బ్రాండిక్స్ ఇండియా సంస్థకు సహకారం కావాలని దొరస్వామి కేంద్ర మంత్రిని కోరారు. సంస్థ దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలపై మాత్రమే సుంకం విధిస్తూ, ఎస్ఈజెడ్‌ల (ఎస్.ఇ.జెడ్) నుండి దేశీయ విక్రయాలను గరిష్ఠంగా 49% వరకు అనుమతించాలని ఆయన కోరారు. అలాగే, ఎస్ఈజెడ్ యూనిట్లకు వర్తించే ప్రయోజనాలను తిరిగి 5% రేటుతో అమలు చేయాలని సూచించారు. ఇంకా, ఎస్ఈజెడ్ యూనిట్లు దేశీయ మార్కెట్ తయారీదారులకు సబ్‌కాంట్రాక్టింగ్ (ఉప-ఒప్పంద పనులు) చేయడానికి అనుమతించాలని, తద్వారా భారత మార్కెట్‌లో ఎస్ఈజెడ్‌ల సమగ్ర అనుసంధానం సులభతరం అవుతుందని దొరస్వామి వివరించారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ ఉన్నతాధికార్లు , బ్రాండిక్స్ ఇండియా జనరల్ మేనేజర్లు, అన్ని యూనిట్ల హెచ్.ఆర్ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## మద్యం, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన



**సీతానగరం నవంబర్ 15 మేజర్ న్యూస్ :** విజయనగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వారి ఆదేశాల మేరకు సీతానగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ సీఐ డీ పద్మావతి పర్యవేక్షణలో స్టేషన్ పరిధిలో ఉన్న సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మద్యం మరియు మత్తు పదార్థాలు వినియోగం వల్ల జరిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. కోట సీతారాంపురం, పూను బుచ్చింపేట, గాదిలవలస జాను ముల్లువలసలో అక్రమ మద్యంకు సంబంధించి దాడులు నిర్వహించారు. వినియోగదారులకు ఎవరికైనా మద్యం నాణ్యతకు, గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 14405, 9440902373కి ఫిర్యాదు చేయవచ్చునని ఆ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ఇల్లా ప్రసన్న లక్ష్మి, సీతానగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్, సిబ్బంది పాల్గొన్నారు.

## తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు పోటెత్తిన భక్తులు

- దేవస్థానం ఈఓ బండ్లమూడి శ్రీనివాస్
- స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు



**గరుగుబిల్లి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయం భు ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరు గాంచిన శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం ఆఖరి ఆదివారం సందర్భంగా ఆయా ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభా తసేవ, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు సర్వదర్శన



ముకు అనుమతించారు. భక్తులు ముందుగా తలనీలాలు సమర్పించు కుని శ్రీవిఘ్నేశ్వర స్వామిని, అభ యాంజనేయస్వామిని,శ్రీసరస్వతి దేవిని దర్శించుకున్న అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వ రస్వామిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకు నేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా భారీ క్యూలై న్లు, త్రాగునీటి సదుపాయంను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు.సుమారు ఎనిమిది వేల మంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు.భక్తులకు టి టి డి ఎస్ టి ట్రస్టు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా హెడ్ కానిస్టేబుల్స్ అన్నెం బాబ్జీ రావు, జి రాము తదితరుల ఆధ్వ ర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తోటపల్లి టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థా పకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, మార్కొండ పకీరునాయుడు, మోనంగి ప్రకాషరావు,తామాడ దుర్గారావు, మార్కొండ వాసుదేవ రావు, మార్కొండ గౌరునాయుడు, శ్రీవారి సేవకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## దైనంధిక జీవితంలో శుభ్రతే ప్రదానం

### - జిల్లా కలెక్టర్ డా.ఎ.ఎన్. ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, నవంబర్ 15:, మేజర్ న్యూస్ :** దైనంధిక జీవితంలో శుభ్రతే ప్రదానమని జిల్లా కలెక్టర్ డా.ఎ.ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్రా- స్వర్ణంధ్రా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం స్వచ్ఛాంధ్రా- స్వర్ణంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు.

పరిశుభ్రతతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛాంధ్రా- స్వర్ణంధ్రా సంకల్పంలో భాగస్వామి కావాలని సూచించారు. జిల్లాలో శానిటేషన్, వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు.భోజనానికి ముందు తరవాత చేతులు శుభ్రపరచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థినులు స్వచ్ఛాంధ్రా- స్వర్ణంధ్రా కార్యక్రమంపై వేసిన డ్రాయింగ్ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మ చంద్రా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎస్. భాస్కర రావు, సహాయ వైద్య ఆరోగ్యశాఖాధికారి వినోద్, జిల్లా మలేరియా అధికారి జగన్మోహన్ రావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ యం.శ్యామల, జిల్లా విద్యాశాఖాధికారి రాజ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిన్నారావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీరామ మూర్తి, రెవిన్యూ సిబ్బంది,వైద్య కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## బత్తిలి వద్ద భారీ గంజాయి రాకెట్ పట్టివేత



**పాలకొండ, మేజర్ న్యూస్ :** భామిని మండలం బత్తిలి వద్ద కేరళ నుండి ఒడిస్సాకు అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి రాకెట్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పాలకొండ డీఎస్పీ రాంబాబు ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం ఈ అక్రమ రవాణాను భగ్నం చేసింది. 76 లక్షల విలువైన గంజాయి స్వాధీనం : పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ దాదాపుగా 6 లక్షల రూపాయలు వరకు ఉంటుందని డీఎస్పీ రాంబాబు తెలిపారు.

గంజాయిని తరలిస్తున్న ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాంబాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రభుత్వం మరియు పోలీసు శాఖ కృత నిశ్చయంతో ఉన్నాయని తెలిపారు. "భవిష్యత్తులో కూడా ఇటువంటి అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుంది, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. ఈ విజయవంతమైన ఆపరేషన్లో డీఎస్పీ రాంబాబుతో పాటు పాలకొండ సిఐ ప్రసాద రావు మరియు బత్తిలి ఎస్సై పాల్గొన్నారు.

## సీతంపేటలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

### - అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్



**సీతంపేట నవంబర్ 15మేజర్ న్యూస్ :** జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ధర్తీ అభ భగవాన్ బిర్సముండా 150వ జయంతోత్సవాలను సీతంపేట ఐటిడిఎలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాతికి బిర్సా ముండా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాకుళం అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పృథ్వీ రాజ్ కుమార్ మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజన జాతికి సంబంధించిన అనేక హక్కులపై పోరాడారు. వాటిలో ముఖ్యంగా భూ సమస్యలకు సంబంధించిన హక్కులపై ప్రత్యేకంగా పోరాడారని అటువంటి బిర్సా ముండాను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మైదాన ప్రాంతాల విద్యార్థులతో పోల్చుకుంటే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక స్కిల్స్ ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు ఐటిడిఏ కల్పిస్తుందని వాటిని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి మాట్లాడుతూ బిర్సా ముండా 150వ జయంతిని నిర్వహించుకోవడం గొప్ప విషయమని అన్నారు. గిరిజన హక్కులను కాపాడడంలో బిర్సా ముండా విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిఐ కళాశాల నుండి ఐటీడీఏ ప్రాంగణం వరకు జన జాతీయ గౌరవ దివస్ యొక్క కార్నివాల్ ర్యాలీని విద్యార్థులచే నిర్వహించారు. ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. తర్వాత ఐటిడిఏ మీటింగ్ హాల్లో గిరిజన స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని భారత



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క లైవ్ షో ప్రసంగాన్ని ఎల్ఈడీ తెరపై ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి సుమారు 600 మంది విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో ఎస్.వి.గణేష్, ఏవో వి.సునీల్ డిప్యూటీ డిఈవో రామ్మోహనరావు, సీఎంవో చిరంజీవులు, స్థానిక ప్రజాప్రతినిధులు తోట మొఖలింగం, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయానికి సర్పంచ్ కండి రమేష్ 5 వేల రూపాయల విరాళం



**బాడంగి, నవంబర్ 15 ( మేజర్ న్యూస్) :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంలో బాడంగి గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కండి రమేష్ గ్రంథాలయ అభివృద్ధి కోసం రూ.5,000 విరాళం ప్రకటించారు.గ్రంథాలయ పరిస్థితులు, విద్యార్థుల వినియోగం, అభివృద్ధి కమిటీ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించిన సర్పంచ్ రమేష్ గ్రంథాలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటుగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్, కమిటీ సభ్యుడు రవిబాబు మాట్లాడుతూ సర్పంచ్ కండి రమేష్ గతం నుంచే గ్రంథాలయ అభివృద్ధికి నిరంతర సహకారం అందిస్తున్నారని, ఆయన అందించిన సాయంతో ఫర్నిచర్, పోటీ పరీక్షల పుస్తకాలు వంటి ఎన్నో అవసరాలను తీర్చగలిగామని తెలిపారు.గ్రంథాలయం తరపున ఆయనకు సభాముఖంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పంట నమోదు కార్యక్రమంపై రైతులకు అవగాహన



**బొబ్బిలి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి రైతు భరోసా కేంద్రం లో పంట నమోదు కార్యక్రమంపై శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని పెంట రైతు భరోసా కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి నిర్వహించిన పంట నమోదు కార్యక్రమంపై బొబ్బిలి మండలంలో గల అన్ని రైతు సేవ కేంద్రాలలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ఖరీఫ్ పంట కాలములో ఏఏ పంటలు రైతులు సర్వే నెంబర్ ప్రకారం పంట నమోదు చేయుచున్నాము వాటి వివరాలు అన్నీ కూడా రైతులు చదివి వినిపించి ఆ లిస్టులను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగినది ఈ పంట నమోదు కార్యక్రమంపై ఏమైనా సందేహాలు గాని మార్పులు చేర్పులు గాని ఉన్నచో ఈ నెల 17వ తారీఖు లోగా గ్రీవెన్స్ సమర్పించవచ్చు అని రైతులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొమ్మి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బేతనపల్లి రమణమూర్తి, ఆర్నిపల్లి శంకర్రావు, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తకాల పర్వం



**బాడంగి, నవంబర్ 15 (మేజర్ న్యూస్) :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల రెండవ రోజు శనివారం బాడంగి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రంథాలయ నిర్వాహకులు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో వివిధ విభాగాలకు చెందిన పుస్తకాలు ఆకర్షణగా నిలిచాయి.పాఠకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై పుస్తకాలను పరిశీలించారు. పఠన సంస్కృతి అభివృద్ధికి, జ్ఞాన విస్తరణకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల భాగంగా మరిన్ని కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి : మున్సిపల్ చైర్మన్ శరత్





**బొబ్బిలి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హై స్కూల్, పాకి వీధి వద్ద గౌరవ చైర్పర్సన్ రాంబార్కి శరత్ బాబు అధ్యక్షతన హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నాడు ఒక్కో థీమ్ పై అవగాహన కలిగినట్లు ఈ నెల హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు మరియు ప్రజలు కూడా చేతులు శాస్త్రీయంగా ఏడు విధాలుగా పరిశుభ్రంగా కడుక్కొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, దీన్ని ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు తర్వాత మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్ రామలక్ష్మీ గారు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, మెప్మా ఆర్పీలందరూ ఈ రోజు కార్యక్రమ ప్రాధాన్యతను పట్టణ ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కమిషనర్ శ్రీమతి ఎల్ రామలక్ష్మీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. కిరణ్ కుమార్, టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జగన్మోహనరావు, రెవెన్యూ ఆఫీసర్ నాగరాజు గారు, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళి, మున్సిపల్ సిబ్బంది, వార్డు సచివాలయం సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

**తెర్లాం నవంబరు 15, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో విలువైన పుస్తకాలను ప్రదర్శించి పిల్లలకు వాటి ప్రాముఖ్యతను గ్రంథాలయ అధికారి సి.హెచ్.కృష్ణ మూర్తి తెలియజేశారు. భారత భాగవత పురాణము లు రామాయణం మహాభారతం అంటే ఏమిటో పిల్లలకు అర్థమయ్యే రీతిలో తెలిపారు. అలాగే నేమాలాం జెడ్.పి. ఉన్నత పాఠశాల క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కే. విస్సు పిల్లలకు లోక జ్ఞానం పైన పలు విషయాలు బోధించారు. గ్రంథాలయ ప్రాముఖ్యత పై కూడా వివరించారు. కార్యక్రమంలో వారితో పాటు విద్యార్థులు పిల్లలు పాఠకులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో మంచి భవిష్యత్తు



**చీపురుపల్లి నవంబర్ 15 మేజర్ న్యూస్ :** పుస్తకాలు చదవడం ద్వార మంచి భవిష్యత్తు లభిస్తుందని చీపురుపల్లి గ్రంథాలయ కార్యదర్శి ఎం ఉషారాణి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకాల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని కనబరచడం ద్వార ఉన్నతమైన అవకాశాలు అందుకోవచ్చన్నారు. చిన్న వయసు నుండి పుస్తక పఠనం నీతి కథలు, నైతిక విలువలు పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంచుకోవడం వలన భవిష్యత్తులో మరి కొంతమందికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మన డబ్బులు-మన లెక్కలు అమలుకు చర్యలు

### - నూరు శాతం రికవరీ తో ఆదాయాన్ని పెంచుకోవాలన్న ఎపిడి





**మెరకముడిదాం నవంబరు 15 మేజర్ న్యూస్ :** మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం అమలుకు తీసుకోవాల్సిన చర్యలు పై మండల వెలుగు సమాఖ్యలో శనివారం మండలం లో గల 44 గ్రామ సంఘాలు అధ్యక్షులతో మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంను నిర్వహించారు. మండల సమాఖ్య ప్రెసిడెంట్ తాడేల. స్వాతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశమునకు వెలుగు డి.ఆర్.డి.ఏ అదనపు సంచాలకులు డాక్టర్ డి.రత్నాకర్, మరియు సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ. చిరంజీవి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రత్నాకర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం నకు బ్యాంకుల నుండి మైక్రో క్రెడిట్ ప్లాన్ పద్ధతి లో సభ్యులకు అవసరం అయినప్పుడు మాత్రమే రుణాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అప్పు పొంది ప్రతీ సంఘ సభ్యురాలు అప్పు డబ్బులతో జీవనోపాధి కార్యక్రమాలకు ఉపయోగించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. డిపిఎం చిరంజీవి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం నుండి సభ్యులకు బయోమెట్రిక్ పద్ధతి లో సామాజిక పెట్టుబడి నిధి సిఐఎఫ్ క్రింద 9 శాతం వడ్డీతో అప్పులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ లోన్స్ ద్వారా తీసుకున్న మొత్తాన్ని తొమ్మిది శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలన్నారు. ఈ తొమ్మిది శాతం వడ్డీలో ఆరు శాతం మండల సమాఖ్య లకు, మిగిలిన మూడు శాతం 100 శాతం రికవరీ చేసిన గ్రామ సమాఖ్యలకు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు, మండల సమాఖ్యలలో నిర్వహించిన సమావేశాలకు నెలవారి ఖర్చులు తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. అప్పుల రూపంలో ఇచ్చిన సామజిక పెట్టుబడి నిధి, స్త్రీ నిధి బకాయిలు లేకుండా 100 శాతం రికవరీ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. రికవరీ అయినటువంటి డబ్బులను తిరిగి రోటీషన్ పద్ధతిలో అప్పులు ఇవ్వాలన్నారు. మండల సమాఖ్య ఆదాయ వనరుల మీద దృష్టి పెట్టాలని తెలిపారు. వచ్చిన ఆదాయంలో 30 శాతం కన్నా ఎక్కువ ఖర్చు పెట్టరాదని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. మూడు నెలలకు ఒకసారి అంతర్గత ఆడిట్ నిర్వహించి సంస్థలను బలోపేతం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం జిల్లాలో ఉన్న ఉన్న 4 లక్షలు 7 వేల మంది మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలం లో 1553 సంఘాలలో ఉన్న సంఘ సభ్యులందరికి ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు."మన డబ్బులు మన లెక్కలు" మొబైల్ యాప్ లో ప్రతీ సభ్యురాలు తమ యొక్క 20 అంకెలు ఐడి నమోదు చేసి వారి పొదుపులు, అప్పులు, వాయిదా మొత్తం, కంతుల సంఖ్య, అన్ని రకాల అప్పు నిల్వలు సులువుగా తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం రాజశేఖర్, సీసిలు కోటేశ్వరరావు శాంతారావు సూర్యారావు సత్యనారాయణ వెంకటరమణ మరియు అన్ని గ్రామాల విఓఏలు పాల్గొన్నారు.

# విజయవంతంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం



**తెర్లాం, నవంబర్ 15 మేజర్ న్యూస్ :** ప్రతి మూడో శనివారం జరుగు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఎంఆర్ అగ్రహారం గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో నివసించే కుటుంబం వారు తమ పరిసరాల్లో పరిశుభ్రతను పాటించి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆయన ప్రజలను కోరారు. మురికి కాలవాల్లో పేరుకుపోతున్న చెత్తను ఏరివేసి తమ సమీపంలో ఉన్న చెత్త తొట్టిలో వేయాలని తద్వారా డంపింగ్ యార్డ్‌కి తరలించే ఏర్పాట్లకు ప్రజల సహకరించాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డిప్యూటీ ఎంపీడీవో ఆర్.నీలిమ పంచాయతీ గ్రామాలు స్వచ్ఛతగా ఉంటేనే పారిశుధ్య నివారణ జరుగుతుందని తద్వారా ఆరోగ్య భద్రత కలుగుతుందని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి వెంకట్రావు పంచాయతీ కార్యదర్శి గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉపాధ్యాయులు గ్రామస్థాయి నాయకులు స్వచ్ఛంద సేవాకర్తలు పాల్గొన్నారు.

# తెర్లాం సచివాలయంలోఈ పంట నమోదుపై గ్రామసభ

## – గ్రామ సభకు హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు



**తెర్లాం, నవంబర్ 15 మేజర్ న్యూస్ :** 2025 ఖరీఫ్ సీజన్ వరికి ఈ పంట నమోదు చేసుకున్న రైతులు తక్షణమే జాబితాలో చూసుకోవాలని అభ్యంతరాలు ఉంటే రేపటిలోగా తెలియజేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వీ.టి. రామారావు రైతులకు సూచించారు .శనివారం స్థానిక గ్రామ సచివాలయంలో రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ వ్యవసాయ సహాయకులు తయారుచేసిన జాబితాలను సరిచూసుకోవాలన్నారు. ఒకవేళ ఏ ఒక్క రైతు జాబితాలో నుంచి మినహాయింపు జరిగితే తక్షణమే సంబంధిత అధికారుల చేత ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వచ్చే వారంలో ప్రారంభ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు రైతులు ప్రభుత్వ నిర్దేశించిన ప్రమాణాలు అనుగుణంగా ధాన్యం సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా తాసిల్దార్ జి హేమంత్ కుమార్ రైతుల ఉద్దేశించి పలు రకాల సూచనలు సలహాలు అందించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు ఈ పంట నమోదులో ప్రతి ఒక్క రైతు నమోదు కాబడింది లేనిది మా వ్యవసాయ సహాయకులను అడిగిన వెంటనే జాబితాలను చూసుకునేందుకు రైతు కేంద్రాలలో ప్రేలాడ తీయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి రైతు జాబితాలు చెక్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వారితోపాటు ఏఈఓ ఎం.ఆదిలక్ష్మి, వి.ఎ.ఎ. కె.రమ్య, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వాదశ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు





**పూసపాటిరేగ, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో వహించేసి ఉన్న శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయ సన్నిధిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. కార్తీకమాసంతో పాటు శనివారం ఏకాదశ పర్వదినం కావడంతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలకు అధిక సంఖ్యలో భక్తుల చేరుకొని సత్యదేవుని వ్రతాలలో పాల్గొన్నారు. 200కు పైగా జంటలు సత్యనారాయణ వ్రతాలలో పాల్గొని పూజలను నిర్వహించగా, అధిక సంఖ్యలో స్వాములు భక్తి భావంతో కూడా ఈ పూజలను నిర్వహణలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభమైన ఈ కార్యక్రమం అనంతరం కలసపూజ షాడోపచార పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రత మహత్యం వివరించే నాలుగు ఘట్టాలను భక్తులకు వివరించే ప్రయత్నం చేశారు. అనంతరం సత్యదేవుని వద్ద పూజా సామాగ్రిని సమర్పించి భక్తి భావంతో ఆ సామాగ్రిని సమర్పించి మనసులో కోరుకున్న కోరికలను నెరవేర్చాలంటూ మొక్కులను భక్తులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యావన్మంది భక్తజనంతో పాటు ఆలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# చినబంటుపల్లి యూపీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర



**మెరకముడిదాం సెప్టెంబరు15 మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా చినబంటుపల్లి యూపీ పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు ఆధ్వర్యంలో, పారిశుధ్యం , పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి తోడ్పడాలని సూచించారు .ఈరోజు నుండి ప్రతి ఒక్కరూ సామూహిక పరిశుభ్రత కొరకు బహిరంగ మలమూత్ర విసర్జనను నివారంచడంలోనూ మరియు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యంపై అవగాహన కలిగే దిశగా ప్రయత్నించి ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గాను, స్వర్ణాంధ్రప్రదేశ్ గానూ తయారు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి ఆవరణలో మొక్కలు నాటారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం ఉద్దేశం




**నెల్లిమర్ల, నవంబరు 15, మేజర్ న్యూస్ :** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికే ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం ఉద్దేశమని ఎంపీడీఓ రామకృష్ణ రాజు పేర్కొన్నారు. నెల్లిమర్ల వెలుగు కార్యక్రమంలో ఎపిఎం సురేష్ ఆధ్వర్యంలో శనివారం ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి వేతనదారులు, డ్రాక్రా సభ్యులకు శిక్షణ అందించారు. నిరక్షరాస్యులైన వయోజనులను శతశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో ఎంఇఓ యు సూర్యనారాయణ మూర్తి, వయోజన విద్య సూపర్ వైజర్ జయరాం పాల్గొన్నారు.

# పరిశుభ్రంతోనే విద్యార్థుల ఆరోగ్యం



**భోగాపురం, నవంబర్ 15: మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి పరిశుభ్రంగా ఉండాలని, భోజనం చేయడానికి ముందు ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రంగా కడుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. రాజాపులోవ సచివాలయ పరిధిలోని మహారాజుపేట ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూపారాణి మాట్లాడుతూ చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం, చక్కనైన భోజనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి గ్రామంలో ఎన్టీఆర్ హౌసింగ్ పథకాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి గాయత్రి, ఐసిడిఎస్ సిబ్బందితోపాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఆర్థిక అభివృద్ధికి మార్క్ఫెడ్ కీలకం

## – ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



**భోగాపురం, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** రైతుల ఆర్థికాభివృద్ధికి మార్క్‌ఫెడ్ కీలకంగా పనిచేయాలని రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శనివారం జిల్లాలోని బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామంలో మార్క్‌ఫెడ్ సంస్థకు చెందిన స్థలాన్ని బంగార్రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ కార్యకలాపాల విస్తరణ, ప్రభుత్వ పథకాల అమలు, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చేపట్టాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. జిల్లాలో వ్యవసాయ రంగం బలోపేతం అయ్యేలా త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు బంగార్రాజు వెల్లడించారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి : డిఎల్‌డిఓ



**చీపురుపల్లి నవంబర్ 15 మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని చీపురుపల్లి డిఎల్‌డిఓ కొత్తకోట హేమ సుందరరావు అన్నారు. చీపురుపల్లి మండలంలోని మెట్టపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించి పాఠశాల, వంటశాల పరిసరాలను ఆయన పరిశీలించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పారిశుద్ధ్య కార్య నిర్వహణపై ప్రతిజ్ఞ, ర్యాలీ చేశారు. ప్రత్యేకించి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన పారిశుధ్య పద్ధతులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా భోజనానికి ముందు చేతులు కడుక్కొని అంటువ్యాధులకు దూరం కావాలని ఆయన సూచించారు. గ్రామంలో బహిరంగ మల విసర్జన ద్వారా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఇంటికి టాయిలెట్లు ఏర్పాటు చేసుకొని వాటిని వినియోగించే విధంగా కృషి చెయ్యాలని సూచించారు. గృహాల వారీగా తడి, పొడి చెత్తలను పంచాయతీ ద్వారా సేకరించాలని వాటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మెట్టపల్లి జడ్పీ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

# పరిశుభ్రతపై అవగాహన



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత పై ప్రతివారు అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆరోగ్యసమాజాన్ని నిర్మించుకోవచ్చును నాయుడువలస ప్రాథమికోన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జె.సి.రాజు విద్యార్థులకు సూచించారు. శనివారం పాఠశాలలో స్వచాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో భాగంగా రోజు స్నానం చేయడం, సబ్బుతోచేతులను శుభ్రపరచుకోవటం, గోళ్లను కత్తిరించుకోవటం, జుట్టును శుభ్రపరచుకోవటం, రోజు పళ్లను తోముకోవటం, దుస్తులను శుభ్రపరచుకోవటం ప్రతివారు చేయాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత పనులన్నారు. అలాగే సమాజ శుభ్రతలో భాగంగా,వ్యక్తి గత, పర్యావరణ, ఆహార,నీటి, శ్వాస కోశ పరిశుభ్రత పై అవగాహన కలిగినప్పుడే సమాజం ఆరోగ్యం గా ఉంటాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ సమాజ పరిశుభ్రతపై తల్లిదండ్రులు లకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు రమణ విద్యార్థులచే పరిశుభ్రత పై స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు రోజమ్మ, జగదీశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల జాతరతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి

**– కొల్లి అప్పలనాయుడు**



**బాడంగి, నవంబర్ 15 (మేజర్ న్యూస్) :** విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో భారీగా వచ్చిన పెట్టుబడులు రాష్ట్ర నిరుద్యోగాన్ని గణనీయంగా తగ్గిస్తాయని మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. ఓ సందర్భంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మొత్తం 410 ఒప్పందాల ద్వారా సుమారుగా రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులు రావడం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషికి నిదర్శనమన్నారు. సదస్సుకు దేశ–విదేశాల పెట్టుబడిదారులు పెద్ద ఎత్తున హాజరుకావడం రాష్ట్ర సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించిందన్నారు. పరిశ్రమలకు అవసరమైన సముద్ర తీరప్రాంతం, వనరులు మన రాష్ట్ర ప్రత్యేకతలని పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ విదేశాల్లోనూ ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు వివరించి నమ్మకం కల్పిస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో పెట్టుబడులకు ఏర్పడ్డ ప్రతికూల వాతావరణం ఇప్పుడు క్రమంగా మారిందని, భవిష్యత్తులో మరింత పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అప్పలనాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**విజయనగరం టౌన్ నవంబరు 15 మేజర్ న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి కాలానుగుణంగా బీపీ షుగర్ వంటి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాల మంచిదని 42వ డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కళావతి పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ నేతృత్వంలో పిన్నింటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో తిరుమల మెడికవర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలతో కూడిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి కళావతి మాట్లాడుతూ సుమారు 200 మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని, రాబోయే రోజుల్లో విస్తృతంగా వివిధ రకాల వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్.రుచిత, పి.కుసుమ, జి.వినీల, డి.అంకిత, ఎస్.ఉషారాణి, సిహెచ్ హేమలత, సాయి మురళి తదితరులు వైద్య శిబిరంలో పాల్గొని సేవలు అందించారు.

# అసంతృప్తి పి.జి.ఆర్.ఎస్.ఫిర్యాదులు పరిశీలించిన డిపిఓ



**మెరకముడిదాం నవంబరు 15 మేజర్ న్యూస్ :** మండల ప్రత్యేక అధికారి డివి మల్లికార్జునరావు. శనివారం మండలంలో గల గర్భాం సచివాలయంలో సంబంధిత అధికారులు ఇచ్చిన నివేదిక ప్రాప్తికి అసంతృప్తి ఫిర్యాదు దారుల నుండి వివరాలు సేకరించారు. నేరుగా ఫిర్యాదుదారులతో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, మండల ప్రత్యేక అధికారి, అయిన డివి మల్లికార్జునరావు మాట్లాడి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో డిపిఓ మాట్లాడుతూ మండలంలో 22 సమస్యలు పి.జి.ఆర్.ఎస్. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అసంతృప్తి వాదులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడేందుకు ఇక్కడకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీసు శాఖకు సంబంధించి బుధ రాయవలస గ్రామానికి చెందిన ఎలకల పెంటయ్య పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసి, ఫిర్యాదుకు న్యాయం జరగక అసంతృప్తితో ఉన్నారన్న విషయం నేరుగా ఆయన కుమారుడు ఎలకల శంకరరావు తో మాట్లాడి పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన సరిది. లక్ష్మ నాయుడు తో భూ సమస్య గూర్చి మాట్లాడడం జరిగిందని అన్నారు. అదేవిధంగా యాడిక గ్రామానికి చెందిన రెడ్డి. బలరాం సాగు చేస్తున్న భూమి వన్ బి మరొకరి పేరున నమోదు అవ్వడం విషయమై ఫిర్యాదుదారుడి తో మాట్లాడి పరిశీలించడం జరిగిందని డిపిఓ మల్లికార్జున రావు తెలిపారు. పిజిఆర్ఎస్ అసంతృప్తి ఫిర్యాదుదారుల దగ్గర నుండి తీసుకున్న వివరాలను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని డిపిఓ ఈ సందర్భంగా తెలిపారు.

# ఉల్లాస్ అక్షరాంధ్రతో సామాజిక సాధికారత : ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, నవంబర్ 15 (మేజర్ న్యూస్) :** సమాజంలోని ప్రతి వ్యక్తి అక్షరాస్యతతో ముందుకు సాగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓ, టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు సుమారుగా 100 మంది ఉపాధి హామీ పథకం వాలంటీర్లు, వెలుగు ఏపిఎం, కార్యాలయ సిబ్బంది తో పాటు సుమారుగా రెండువందల మంది వెలుగు వాలంటీర్లు అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఎంపీడీవో కార్యాలయము అధికారులు సిబ్బంది తదితర శాఖల సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ "శిక్షణ పొంది, ఆ జ్ఞానాన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికీ చేరవేయడం మనందరి బాధ్యత. ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ పఠన–లేఖన నైపుణ్యం, డిజిటల్ లిటరసీ, ప్రాథమిక గణిత పరిజ్ఞానం అందుతుంది. అక్షరాస్యత వలన ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే అవకాశాలు పెరుగుతాయి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి" అని తెలిపారు.

# దోహా సదస్సు ప్రతినిధి చిట్టిబాబుకు సత్కారం



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 15: మేజర్ న్యూస్ :** ఇటీవల ఖతార్ రాజధాని దోహా లో ఐక్యరాజ్య సమితి నిర్వహించిన అంతర్జాతీయ సామాజిక అభివృద్ధి సదస్సులో పాల్గొని బీదరికం, వివక్షత, ఆకలి చావులు వంటి అంశాలపై ఆ సదస్సులో తన ప్రజెంటేషన్ ను అందించిన సామాజిక వేత్త, దళిత బహుజన శ్రామిక యూనియన్ ప్రతినిధి, బాలల హక్కుల పరిరక్షకుడు పెంకి చిట్టిబాబు దంపతులను సంఘ సేవకులు, మానవతావాది, ఏటికే వెలుగు వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు, ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ ధర్మకర్త డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) శుక్రవారం రాత్రి ఘనంగా సత్కరించారు.

ప్రజల అభ్యున్నతి కోసం పరిశ్రమిస్తూ అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో సమ సమాజం, నవ సమాజం కోసం తన వంతు సామాజిక స్పృహతో కృషి చేస్తున్న చిట్టిబాబు లాంటి సామాజిక వేత్తలను సత్కరించడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తిని కలిగిస్తుందని ఖలీల్ బాబు వ్యాఖ్యానించారు. చిట్టిబాబు ఎన్నో ప్రజా సమస్యలపైన సామాజిక శాస్త్రీయత ద్వారా అధ్యయనం చేస్తున్నారని కొనియాడారు. తన అధ్యయన నివేదికలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో నివేదిస్తూ, ప్రభుత్వాల పాలనా విధానాల్లో తీసుకునే నిర్ణయాలపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాన్ని చూపిస్తున్న చిట్టిబాబు కృషి అభినందనీయమని ఖలీల్ బాబు ప్రశంసించారు. దర్బార్ కి విచ్చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎలిశెట్టి సురేష్, సిఐలు నరసింహ మూర్తి, వెంకట రమణ, ఎస్సై సత్యనారాయణ, సోషల్ సర్వీస్ యూత్ అంబాసిడర్ ఎండీ అహమ్మద్ బాబు, చేయూత ఫౌండేషన్ ఫౌండర్ ఎం.రాము, జర్నలిస్ట్ జైరాజ్ తదితరులు ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొని చిట్టిబాబు అభినందించారు.

# డెడికేటెడ్ కమిషన్ వేసి-బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

**- బీసీ సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు గదుల వెంకట రావు**



**విజయనగరం టౌన్, నవంబరు 15, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గదుల వెంకట రావు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇదే అంశంపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు "బీసీ జనగణన-వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ" హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందే అన్నారు. అందులో భాగంగా హైకోర్టు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, పంచాయతీరాజ్- పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం"పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసిందన్నారు. తమ తరపు సీనియర్ న్యాయవాది సత్యప్రసాద ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయక పోవడంతో, వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు.

# దుగ్గేరు హైడ్రో ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ కన్వీనర్‌గా రాయల సుందర్రావు

- కో కన్వీనర్లుగా ఊరికి ముత్యాలు ,పీడిక అసిరి సహా 32 మంది సభ్యులు - దుగ్గేరు పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేకి జేఏసీ ఏర్పాటు
- వందలాదిమంది గిరిజనులతో దుగ్గేరు పవర్ ప్రాజెక్టు వ్యతిరేక బహిరంగ సభ - ప్రాజెక్ట్ నిర్మాణమే జరిగితే, గిరిజన గ్రామాలతో పాటు వేలాది ఎకరాల భూములకు నష్టం
- రైతు కూలి సంఘం జిల్లా నాయకులు డి.వర్మ - ప్రాజెక్ట్ నిర్మిస్తె పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుంది - ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ కన్వీనర్ రాయల సుందర్రావు







**మక్కువ, నవంబర్ 15, (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం దుగ్గేరు గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న పంపుడ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ (పి.ఎస్.పి) ని వ్యతిరేకిస్తూ శనివారం దుగ్గేరులో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు దుగ్గేరు చుట్టుపక్కల గిరిజన గ్రామాలైన మూల వలస, మెండంగి , కొంజుపాక, యర్ర సామంతవలస, యర్రమట్టి వలస, ఊటగెడ్డ, బొడ్డు సామంతవలస, కోదు పెద్దవలస, మార్కొండపుట్టి, శీబిల్లి, ఇటుక వలస, బెలగండ తదితర గిరిజన గ్రామాలు నుండి గిరిజన నాయకులతోపాటు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు. దుగ్గేరులో నిర్వహించిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేకిస్తూ ఏర్పాటు చేసిన జేఏసీకి కన్వీనర్‌గా గిరిజన నాయకులు రాయల సుందర్రావును ఏకగ్రీవంగా నియమించారు. కోకన్వీనర్లుగా రైతు కూలీ సంఘం నాయకులు ఊయక ముత్యాలు, పీడికి అసిరి, మర్రి చెంచు లతో 32 మందితో హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీని ఏర్పాటు చేశారు. దుగ్గేరు ప్రాంత గిరిజనులకు, రైతులకు, నష్టం కలిగించే దుగ్గేరు పంపుడు హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 84 ను రద్దు చేయాలని, ఈ ప్రాంతంలో సురాపాడు మినీ రిజర్వాయర్‌ను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఈ సభ తీర్మానించింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైఅతిథులుగా హీజరైన రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ.. దుగ్గేరు గిరిజన ప్రాంతంలో రెండు వేల మెగావాట్ల పంపుడ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి దాదాపుగా వేయి నుంచి 1500 ఎకరాల వరకు భూమి అవసరమవుతుంది. ప్రాజెక్ట్ నిర్మాణానికి అనేక గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందన్నారు. మన ప్రాంతం లోనే కాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లా, కురుకుటి ఏరియాలలో కూడా ఇటువంటి పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా జనాలు పోరాడుతున్నారు. వారిపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్న వెనక్కి తగ్గకుండా జీవన పోరాటం సాగిస్తున్నారని మనం కూడా అదే స్ఫూర్తితో ఐకమత్యంగా ఉండి పోరాడినప్పుడే మన ప్రాంతాన్ని మనం కాపాడుకోగలుగుతామన్నారు. పంపుడ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ రాయల సుందర్ రావు మాట్లాడుతూ.. మన ప్రాంతంలో ఈ ప్రాజెక్టు రావడం వలన ఇక్కడ ఉండే గిరిజనులకు, గిరిజనేతర రైతులకు, పర్యావరణానికి నష్టం చేకూరుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే తరాలుగా జీవనం సాగిస్తున్న గిరిజనులు భూములతో పాటు గ్రామాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ప్రైవేట్ కంపెనీల లాభాల కోసం ఇంతమంది గిరిజనుల జీవనాధారమైన అడవిని భూమిని నాశనం చేయడం ప్రభుత్వాలకు తగదన్నారు. ఈ కంపెనీ రావడం వలన ఉద్యోగాలు వస్తాయని భ్రమలు కల్పిస్తున్నారని. ప్రైవేట్ కంపెనీ ద్వారా వచ్చే ఉద్యోగాలు శాశ్వతమైనవి కావని పైగా ఈ కంపెనీ ద్వారా వచ్చే ఉద్యోగాలు చాలా తక్కువ మాత్రమే ఉంటాయని చూచించారు. గిరిజనుల ఆవాసాలను, భూములను, ప్రకృతి వనరులను కొన్ని కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం అమ్మేస్తున్న ఈ ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని, దుగ్గేరు పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ రాకుండా అందరం ఒకటై పోరాడాలని పిలుపునిచ్చారు.

## నేడు చిలకాంలో 12వ నవకుండలి గాయత్రి మహా యజ్ఞం



**గరుగుబిల్లి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిలకాం గ్రామంలో ఆదివారం 12వ నవ కుండలి గాయత్రి మహాయజ్ఞంతో పాటు భగవద్గీత పారాయణంను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసు శర్మ యాజి ఆశీస్సులతో 12వ నవ కుండలి గాయత్రి మహా యజ్ఞం భగవద్గీత పారాయణం నిర్వహించడం జరుగుతోందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు తెలిపారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో 12వ నవకుండలి గాయత్రి మహాయజ్ఞంతో పాటు భగవద్గీత పారాయణంలు నిర్వహిం చడం జరిగిందని రామ్మో హనరావు మాస్టారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమా నికి బ్రహ్మశ్రీ శంభాన హేమ సుందరాచార్యులు హాజరు కానున్నారని తెలిపారు. చిలకాం గ్రామంలో నిర్వహిస్తున్న 12వ నవ కుండలి గాయత్రీ మహా యజ్ఞంతో పాటు భగవద్గీత పారాయణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు కోరారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి సోపానాలు




**సీతంపేట నవంబర్ 15మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయ 58వ వారోత్సవాలు రెండవ రోజు స్థానిక గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. పిల్లలకు విజ్ఞాన్ని అందించే పుస్తకాలు కథలు, జనరల్ నాలెడ్జ్, ప్రయోగాలు,వేదికగణితం, జాతీయ నాయకుల జీవిత విశేషాలు కథలు కాకుండా విద్యార్థిని,విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రూప్స్ పుస్తకాలు, డీఎస్సీ, రైల్వే, బ్యాంకింగ్ వాటికి చదివే పుస్తకాలు వున్నాయి, ఇవే కాకుండా దిన పత్రికలు, వార పత్రికలు,మాస పత్రికలు కూడా అందరికీ అందుబాటులో వున్నాయి ఇవి చదువు కొని విజ్ఞాన వంతులు కాకుండా ఉద్యోగాలు కూడా పొందే అవకాశాలు ఉంటాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయకుడు రామకృష్ణ పాఠకులు పాల్గొన్నారు.

## జీవితమే అద్భుతం యూ ట్యూబ్ వీడియో సాంగ్‌ను ప్రారంభించిన సిరమ్మ





**విజయనగరం, మేజర్ న్యూస్ :** గురజాడ కళాభారతిలో త్యాగరాజ సంగీత కళాశాల వారిచే నిర్వహిస్తున్న జీవితమే అద్భుతం యూ ట్యూబ్ వీడియో సాంగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు. భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ గురజాడ కళాభారతి భారతీలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళలకు సంస్కృతికి నిలయం మైన విజయనగరంలో ఇటువంటివీడియో సాంగ్‌ను ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

ఈ యూ ట్యూబ్ యాజమాన్యం వారు కళలకు పెద్ద పీట వేసే కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విజయనగరంలో ఎంతో మందిప్రతిభ గల కళాకారులు ఉన్నారని వారి గూర్చి సమాజానికి తెలిసేలా పాటలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌తో ఆరోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పు

– రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్ – షాపుల ముందు డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయాలి



**గరుగుబిల్లి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రతీ ఒక్కరూ అవ గాహన కలిగి ఉండి, ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) కోరారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగ ముగా గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సచి వాలయ సిబ్బందితో కలిసి ఆయా వీధులలో పర్యటించిన సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) కిరాణా షాపులు టీ దుకాణాల ముందు విధిగా డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధముగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ విని యోగానికి స్వస్తి పలికి ప్రత్యామ్నా యంగా మార్గాలు అనుసరించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తో ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తుందని వీటికి ప్రత్యామ్నా యంగా క్లాత్ మెటీరియల్ తో తయారైన సంచులు, పేపర్ కవర్స్, మెటల్,స్టీల్ వాటర్ బాటిల్స్ విని యోగానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్లాస్టిక్ క్రమేణా చిన్న మైక్రోప్లాటిక్‌గా విచ్ఛిన్నమై నీరు,గాలి,ఆహారం ద్వారా మనలో ప్రవేశించి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. ప్రస్తుతం ఎదుర్కొం టున్న ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్‌కు ప్రధాన కారణ భూతం ప్లాస్టిక్ కాలుష్యమని తెలి పారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ తో ఉన్న వేడి ఆహార పదార్థాలు తీసుకోవడం ఎక్కువ అనర్థం కలుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, అంగన్వాడి వర్కర్లు మరడాన సావిత్రి, చింతల అరుణ కుమారి, వెలుగు వివోఏ బోను విజయలక్ష్మి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు మర్రాపు శంక ర్రావు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ - పిహెచ్‌సి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రం చేసిన సిబ్బంది**






**గరుగుబిల్లి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ అన్నారు.మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిసరాలు పరిశుభ్రం చేయడంతో పాటు మానవ హారం కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వైద్యాది కారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అదే విధంగా గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేరొన్నారు.ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ తెలిపారు.ప్లాస్టిక్ వస్తువులు,పాల ధిన్ కవర్లు,బ్యాగులు వాడకం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు అవగా హన కల్పించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, దాసరి మృత్యుంజయరావు, పొన్నగంటి శ్రీనువాసరావు, బురిడి ఫకీరునాయుడు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలి : ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి వెల్లడి



**గరుగుబిల్లి, నవంబరు 15, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవర్చుకోవాలని గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి అన్నారు.మండల కేంద్రం లోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథా లయ వారోత్సవాలలో భాగముగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాలలో శాఖ గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదన రావు ఆధ్వర్యంలో గ్రంథాలయ అధికారి కె.మాధవి సంపూర్ణ సహా య సహకారంతో పుస్తక ప్రదర్శన కార్యక్రమమును నిర్వహించారు. పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనికుమారి మాట్లాడుతూ గ్రంథా లయాలు విజ్ఞాన భాండాగారాలని పేర్కొన్నారు. ఈమేరకు గ్రంథాల యాలను విద్యార్థులు నిరుద్యోగులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ రజనీకుమారి కోరారు.పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో పెద్ద సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల గ్రంథాలయ అధికారి కె మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం.. ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్**



**సీతానగరం, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్య దర్శుల పర్యవేక్షణలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించి కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అదేవిధంగా మానవహారం కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈ మేరకు ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్య క్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేరొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగిపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని ప్లాస్టిక్ వస్తువులు,పాలధిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు. సర్పంచులు గ్రామ పెద్దలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిశంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ : రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు

**పార్వతీపురం, నవంబర్ 15:, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 13 న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో పోలీసు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో కేసులను ఇరువురి అంగీకారంతో రాజీ చేయడం జరుగుతుందని అందుకు



తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు జడ్జి సూచించారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి లోక్ అదాలత్ కార్యక్రమం ఉపయోగపడుతుందని జడ్జి తెలిపారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరిగితుందని పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను సామరస్యం పరిష్కరించుకుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించకుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు.లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందని ప్రతీ కాక్షిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పోలీసు శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వంట శాలలను రద్దు చేయాలి



**సీతానగరం నవంబర్ 15 మేజర్ న్యూస్ :** మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మండల తాహశిల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం జిల్లా కార్యదర్శి వైశాంతి కుమారి, సిఐటియు మండల కార్యదర్శి జి.వెంకటరమణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలనుండి బడి పిల్లలకు రుచి కరమైన తిండిని అందిస్తున్న కార్మికులకు కనీస వేతనం లేదు, కుకింగ్ బిల్లులు నెలల సక్రంగా అందడం లేదు, వంట నిర్వాహనకు అప్పులు తెచ్చి వడ్డీలు పడుతున్నామని, ఎన్నో వ్యయ ప్రయాసాలు ఓర్చుకుని సేవ చేస్తున్న వంట కార్మికులకు ప్రభుత్వం నుండి చూపుతోందని, ప్రభుత్వాలు ఎన్ని మారిన నా బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, నియోజకవర్గ పరిధిలో సామూహిక వంటశాలలు ఏర్పాటు చేసి, నిర్వాహకుల బతుకొలను రోడ్డుపాలు చేయడానికి ప్రభుత్వం కుట్రచేస్తుంది, కావున తక్షణమే ప్రభుత్వము తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వంటలకు నెలనెలా సక్రంగా వేతనం, కుకింగ్ బిల్లులు చెల్లించాలని, ప్రతి సంవత్సరం 2జతలు యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మిడ్డే మీల్ కార్మికులు యస్, కురమమ్మ, వై.సావిత్రి, సి.హెచ్. వసంత, లక్ష్మి, వల్లమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.


## పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి మూలం

**– జిల్లా విద్యాశాఖ అధికారి బి.రాజ్ కుమార్**



**పార్వతీపురం రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి బత్తుల రాజ్ కుమార్ గారు తెలిపారు. ఈరోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సిపురంను సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గురించి వివరించి పాఠశాల చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. ఐడిబిఐ సౌజన్యంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని అందించడంలో సహకారం అందించిన జిల్లా విద్యాశాఖకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోన సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణారావు, ఉపాధ్యాయులు వెంకటనాయుడు,మురళి, బీవీ పట్నాయక్, బివిఆర్‌కెయం నాయుడు పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్లలో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు



**గుర్ల, నవంబర్15, మేజర్ న్యూస్ :** గుర్లమండలంలో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.అయితే ఇక్కడ కంపెనీ ఏర్పాటుకు అనుకూలం ఉందని ప్రభుత్వ నివేదిక వచ్చిన వెంటనే భూ సేకరణ పనులు చేపట్టి చేపట్టనున్నారు.మండల పరిధిలో గల కెల్ల, బెల్లాన పేట, దమసింగి మంజ పూర్ పేట, ఎస్ఎస్ఆర్ పేట, సోలిపిగ్రామాల పరిదిలో కంపెనీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతాయని తెలుస్తుంది. ప్రస్తుతం మండలం పరిధిలో కెల్ల సమీపంలో1085 ఎకరాలలో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ సంస్థకు 1085 ఎకరాలు భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలుస్తోంది.ఆ సంస్థ8570.50 కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉంది. కంపెనీ వెలసిన తర్వాత ఏడాదికి రెండు మిలియన్ టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుంది దీనిద్వారా 750 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయి. టౌన్ షిప్ ఏర్పాటుకు97 ఎకరాలు, రైల్వే సైడింగ్‌కు 53 ఎకరాలు కేటాయించనున్నారు. అయితే స్టీల్ ప్లాంట్ రెండు దశల్లో పూర్తి చేయడానికి సంస్థ ముందుకొస్తున్నట్టు తెలుస్తోంది.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి



**పాచిపెంట, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండలం మోదుగ పంచాయతీలో శుక్రవారం ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ కే వెంకట సురేష్ విలేకరులకు తెలిపారు. పోలీసుల కథనం మేరకు స్థానిక విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదులో వివరములు ఇలా వున్నాయి. కాత్రగుడి గ్రామం వద్ద ఒక వ్యక్తి చనిపోయి పడి ఉండడంతో ఆ సమాచారంపై విఆర్ఓ ఎంక్వయిరీ చేయగా సదరు వ్యక్తి వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన రంజిత్ రావుగా గుర్తించడం జరిగిందని, ఆ వ్యక్తి వారం రోజుల క్రితం హైవే వర్క్ కోసం కాంట్రాక్టర్ వద్ద కూలి పని నిమిత్తం వచ్చినట్టు తెలిపారు. అప్పటినుంచి పని సరిగా చేయకుండా మతిస్థిమితం లేకుండా చుట్టుపక్కల తిరుగుతున్నాడు. మతిస్థిమితం లేకపోవడం వలన సరిగా ఆహారం తీసుకోక పోవడం వలన, చలి కారణంగా కాత్ర గుడ్డి గుట్ట వద్ద చనిపోయి పడి ఉండడంతో ఆ విషయంపై తగు చర్య నిమిత్తం వీఆర్వో పాచిపెంట పోలీసుల కు ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు మేరకు పాచిపెంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి శనివారం నాడు శవ పంచినామా, పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని అతనితోపాటు పనిచేస్తున్నటువంటి మృతుని దగ్గర గ్రామస్తులకు అప్పగించి స్వగ్రామానికి పంపడమైనది.

## రేపు తోటపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం



**గరుగుబిల్లి, నవంబరు 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం లో కార్తీక మాసం ఆఖరి సోమ వారం సందర్భంగా శివపార్వ తుల కళ్యాణ మహోత్సవమును ఆలయ అర్చకులు రాచూరి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుందని కమిటీ సభ్యులు శ్రీకాంత్ చతుర్వేది, తిమిటి ప్రతిభావిరాజితలు తెలిపారు. ఈ మేరకు శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంట లకు శివపార్వతుల కళ్యాణమును నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. శివపార్వతుల కళ్యాణ ములో తోటపల్లి గ్రామానికి చెందిన మార్కొండ సీతంనాయుడు,రమ ణమ్మ దంపతులు తదితరులు పాల్గొనడం జరుగుతుందని ఆలయ అర్చకులు రాచూరి గోపాలకృష్ణ తెలిపారు. అదే విధంగా కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును దాతల సహకారముతో నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు వెల్లడించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.

## నూతన రైస్ మిల్లు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్సీ విక్రాంత్



**బొబ్బిలి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం కలవరాయి గ్రామంలో శనివారం నూతన రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు రైస్ మిల్లు యజమాని బండారు మూర్తి ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మా మూడు వార్డులపై వివక్ష ఎందుకు

### రూ. 2.5 కోట్లు అభివృద్ధి పనులపై ప్రత్యేక సమావేశం

**పాలకొండ,మేజర్ న్యూస్ :** స్థానిక నగర పంచాయతీ పరిధిలోని మూడు వార్డులు మినహా 17 వార్డుల్లోనూ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రత్యేక ఎస్సీ ఎస్టీ నిధులతో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. షెడ్యూల్డ్ కులాల నివాస ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రెండున్నర కోట్లు రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో ఇచ్చిన ప్రతిపాదనలతో రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు జరిగింది. నగర పంచాయతీలోని 9,14,18 వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించకపోవడంపై 18వ వార్డు కౌన్సిలర్ మోహన్ ప్రశ్నించారు. పట్టణంలోని 17 వార్డులకు కూడా నిధులు మంజూరు చేస్తూ మిగిలిన మూడు వార్డులపై వివక్ష తగదని ఆరోపించారు. తమ వార్డుల్లో కూడా ఎస్సీ ఎస్టీలు ఉన్నారని వారికి తామే సమాధానం చెప్పుకోవాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం ఈ సమావేశంలోనే చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేస్తానని నిలదీశారు. దీనిపై కమిషనర్ స్పందించారు. ఆ మూడు వార్డుల్లో కూడా అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని సమస్యలను తెలియజేయాలని కోరారు. ఈ నెలాఖరులో జరిగే సమావేశంలో మంజూరు చేస్తామని తెలియజేశారు. నగర పంచాయతీ పరిధిలోని చెత్తను తరలించేందుకు నెలకు రూ. 1.5 లక్షలు మంజూరు కోసం ఎజెండాలోని అంశంపై సభ్యులు ముక్తకంఠంతో విభేదించారు. ప్రజాధనం దుర్వినియోగం చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని తక్కువ డబ్బుల్లోనే చెత్తను తరలించే ప్రక్రియ చేపట్టవచ్చని సూచించడంతో ఎజెండాలోని అంశాన్ని తొలగించారు.



**పీతల బందలో అక్రమ నిర్మాణాలు...**

ప్రజలకు సంబంధించిన పీతల బంధ చెరువులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని రెండు నెలలుగా తెలియజేస్తున్నప్పటికీ ఎందుకు స్పందించడం లేదని తొమ్మిదో వార్డు కౌన్సిలర్ పల్లా భాను కమిషనర్ను ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువు గర్భంలోనే సరవేగంగా కట్టడాలు జరుగుతున్నా ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం చూడడానికి కూడా రాలేదని ఇది ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు . నిర్మాణానికి చెందిన ఫీజుబులిటీ కాలం చెల్లిందని దీనిపై ఇప్పటికే తాసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేశామని పల్లా భాను వివరించారు. తాసిల్దార్ నుండి నివేదిక వచ్చేంతవరకు పనులను నిలిపివేయాల్సిన బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ సమాధానం ఇస్తూ ఆ ప్రాంతాన్ని సందర్శించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రావివలసలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**– పాల్గొన్న ఎంపిటిసి కోట సుమన్, సర్పంచ్ బొత్స అప్పడు – పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం..కార్యదర్శి రంభ శశి**



**గరుగుబిల్లి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీలో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ లో ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్), గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు తదితరులు పాల్గొని కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అదే విధంగా మానవహారం కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ మాట్లాడుతూ పరిస రాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్య క్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వంగిపురం శ్రీనివాసరావు మాట్లా డుతూ ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని ప్లాస్టిక్ వస్తువులు,పాలథిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చొక్కాపు దామోదరరావు, కార్యదర్శి రంభ శశి భూషణరావు, విఆర్ఓ మండంగి గౌరీశంకర్రావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మతి స్థిమితం లేక ఒంటరిగా జీవించిన వ్యక్తికి చివరి గౌరవం

### మానవత్వం చాటుకున్న ఎస్ఐ రమేష్

**బొబ్బిలి, నవంబర్ 15: మేజర్ న్యూస్ :** సమాజం అంచుల్లో జీవించి,ఎవరి ఆసరా లేక మరణించిన ఒక నిరాధార వ్యక్తికి చివరి క్షణాల్లో గౌరవం కల్పిస్తూ బొబ్బిలి ఎస్ఐ రమేష్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. అందిన సమాచారం ప్రకారం,మతి స్థిమితం లేక సంవత్సరాలుగా ఒంటరిగా తిరుగుతూ వచ్చిన ఒక వ్యక్తి ఇటీవల కరెంటు వైర్ ను తాకి రెండు రోజులు క్రితం ఆకస్మికంగా మరణించాడు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో మృతదేహాన్ని చూసుకునే వారు ఎవరూ లేకుండా పోయారు. విషయం తెలిసిన వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని, అన్ని విధి విధానాలు పూర్తి చేసి,తన ఆధ్వర్యంలో ఆయన మృతదేహాన్ని పూడ్చే చర్యలు చేపట్టారు. పోలీసుల బాధ్యత చట్టరక్షకులుగా మాత్రమే పరిమితం కాదని, సమాజంలోని ప్రతి మనిషికి గౌరవం అందేలా చూసే బాధ్యత కూడా తమదేనని ఎస్ఐ రమేష్ తన వ్యవహారంతో మరోసారి రుజువు చేశారు. నిరాధారులు, బలహీన వర్గాలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడే వ్యక్తుల పట్ల పోలీసులు చూపాల్సిన మానవస్పందన ఎలా ఉండాలో రమేష్ పని అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ మేరకు ఎస్ఐ రమేష్ పట్ల స్థానిక ప్రజలు,అధికారులు అభినందిస్తున్నారు. "ఒక మనిషికి చివరి



గౌరవం ఇవ్వడం గొప్ప సేవ. ఇది మానవతా విలువలను నిలబెట్టే చర్య," అని పలువురు ప్రశంసించారు. సమాజం మరిచిపోయిన ఒక మనిషికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించటం ద్వారా, "మానవత్వమే మహత్యం" అన్న సందేశాన్ని ఎస్ఐ రమేష్ హృదయానికి హత్తుకునేలా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూపర్ క్లైవ్ మరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు షూస్ పంపిణి..

- మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఉచిత సైనిక శిక్షణ
- సమాజానికి ఇలాంటివారు అవసరం ఎంతైనా ఉంది
- ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు మార్పు విజయకుమార్
- సేవా దృక్పథంతో ఘట్కా క్రీడాకారులకు సహాయం



**నరసన్నపేట, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ పేరిట గత నాలుగు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, స్వచ్ఛందంగా ముందుకు సాగుతున్న మార్పు విజయ్ కుమార్ శనివారం పేద విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నరసన్నపేట పట్టణంలో గత కొంతకాలము నుండి విశ్రాంత సైనికులు బొమ్మాలి ఖగేశ్వరరావు, సూరపు సురేష్ కుమార్ పేద విద్యార్థులకు ఉచితంగా సైనిక శిక్షణతో పాటు, ఘట్కా క్రీడను పరిచయం చేసి జాతీయస్థాయి ప్రతిభ కలిగిన విద్యార్థులను తయారుచేసి ప్రోత్సహించి, జాతీయ పోటీల్లో పాల్గొనేటట్లు ఎన్నో పథకాలు సాధించే విధంగా తీర్చిదిద్దారు. వీరు అందిస్తున్న నిస్వార్థ సేవకు ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరి ఇరువురిని మార్పు విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఏదైనా అవసరాలు ఉంటే తమ సంప్రదించాలని సూచించారు. ఆ విజ్ఞప్తి మేరకు తమ తమ దగ్గర శిక్షణ పొందుతున్న పేద కుటుంబాలకు చెందిన వారిని గుర్తించి షూస్ అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు శనివారం మార్పు విజయ్ కుమార్ గొట్టిపల్లి వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి, షూస్ అందజేసి, అందరు విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే దృక్పదముగా ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి అనేక విమర్శలు ఎదుర్కొని ప్రశంసలను మెట్లగా తీసుకొని ముందుకు సాగుతున్నానని, ఈ సేవా కార్యక్రమంలో అనేకమంది తమ సహాయ సహకారాలు అందిస్తున్నారని, విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించిన తర్వాత ఈ సమాజంలో అవసరమన్న వారికి తగిన సహాయమందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దండి భాస్కరరావు మాట్లాడుతూ సామాజిక సేవే దృక్పథంతో ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ తల్లిదండ్రులు పేరుతో ఏర్పాటు చేయడం, పేదలకు సహాయం గత పది ఏళ్లుగా చూస్తున్నానని, ఇలాంటి వ్యక్తులు రాజకీయంగా సేవలందిస్తే ఇంకొంతమందికి సేవలు పొందే అవకాశాలు లభిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొట్నూరు పృథ్వీ మాట్లాడుతూ సమాజంలో ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలలో తనను భాగస్వామి చేయడం ఆనందంగా ఉందన్నారు. సంకల్ప సిద్దితో అనేక రూపకల్పన చేసి సహాయం అందించడంలో ఆయన నేర్పరి అని అన్నారు. విద్య నేర్చుకుంటున్న మీ అందరూ మీ గురువుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఉచితంగా శిక్షణ అందించడమే కాకుండా గట్టిగా క్రీడను తమకు ప్రావీణ్యత అందిస్తున్న గురువులకు వందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొమ్మాలి ఖగేశ్వరరావు మాట్లాడుతూ ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్పు విజయ్ కుమార్ అందించిన సహాయము మరువలేనిదని పేద విద్యార్థులకు సౌకర్యాలు కల్పన కోసం ఆయన చేసిన సహాయం గొప్పదని కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన సదస్సు



**నరసన్నపేట, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సంపత్ సాయి జూనియర్ కళాశాల లో శనివారం ఉదయం బాలల హక్కులపై అవగాహన సదస్సు ను ఔట్ రిచ్ వర్కర్ బాల రక్ష విభాగం కు చెందిన ఏ.గీత ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.గీత ,చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ యం. సునీత మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేది ఒక సామాజిక దురాచారమని,దీనిని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని రూపు మాపాలని తెలియ చేశారు.బాల్యవివాహాలు అనేవి ఆడపిల్లల అభివృద్ధిని అడ్డుకునే చర్య అని, దాని వలన ఆడపిల్లలకు అనారోగ్య సమస్యలు ఏర్పడడమే కాకుండా క్రమంగా గృహ హింస కూడా ఎదుర్కోవలసి వస్తుందని,కుటుంబం సమస్యలను స్థైర్యంగా ఎదుర్కోలేరని కావున బాల్య వివాహాలు చేయకూడదని , అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించడమైనది.జిల్లాలోని బాల బాలికల అందరి కోసం మిషన్ వాత్సల్య అనే పథకం కింద బాల రక్ష విభాగం పనిచేస్తుందని, రక్షణ అవసరమైన పిల్లలకు వసతి నిమిత్తం బాల సదనం ఉన్నదని తెలియ చేశారు.బాల్య వివాహం చేస్తున్నారని సమాచారం తెలిస్తే గనక వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని తెలియ చేశారు.అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలను ఖచ్చితంగా చదివించాలని, పనులలో పెట్టుకోకూడదని సూచించడమైనది.బడి మధ్యలో మానేసిన పిల్లలపై ప్రత్యేక నిఘా పెట్టి వారిని తిరిగి చదువుకునేట్టు గా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది.ఈ కమిటీ గ్రామం లోని బాల బాలికల హక్కులు కాపాడుతూ, పిల్లలు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే పై అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించడమైనది.ఈ కార్యక్రమం లో ఏ .గీత (ఔట్ రిచ్ వర్కర్ బాల రక్ష విభాగం) యం.సునీత (చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్) సచివాలయం మహిళ పోలీస్ లలిత పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా పనులు గుర్తింపు

**మెలియాపుట్టి, నవంబర్ 15, మేజర్ న్యూస్:** ప్రజలకు అవసరమైన కొత్త పనులు గ్రామ సభలు నిర్వహించి పనులు గుర్తించి ప్రభుత్వం ఆమోదంతో ఉపాధి పనులు చేయడం జరుగుతుందని ఉపాధి ఏపీఓ రవి అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలం రట్టిని గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామములో అవసరమైన పనులు గుర్తించి వాటి ఆమోదం కొరకు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు కాలువలు తదితర అవసరాలను అధికారులు గుర్తించారు. ఈ సమావేశంలో ఈసీ ఆదినారాయణ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్ కుమార్ సర్పంచ్ ప్రతినిధి హరిచంద్ర స్వాములు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగరాజు, మెట్లు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన మహా మృత్యుంజయ యాగం



**కోటబొమ్మాళి, నవంబరు 15, మేజర్‌న్యూస్:** జనం న్యూస్ 15 నవంబర్ కోటబొమ్మాళి మండలం: గడిచిన మూడు రోజులుగా స్థానిక కొత్తమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో వేదపండితులు సుసరాపు గణపతి శర్మ, సద్గురు కృష్ణయాజీ, అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆద్వర్యంలో ఘనంగా జరుగుతున్న మహా మృత్యుంజయ యాగం శనివారంతో ముగిసింది. ఈ ఆద్యాత్మిక కార్యక్రమంలో పాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

## శాఖ గ్రంథాలయం లో పుస్తక ప్రదర్శన

- స్వచ్ఛ ఆంధ్రా బిస్వర్ణ ఆంధ్ర



**నందిగాం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** నాడు శాఖా గ్రంథాలయం నందిగాంలో గ్రంథాలయఅధికారి ఎస్.ఉదయ్ కిరణ్ అధ్యక్షతన "పుస్తకప్రదర్శన" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ గారు ,తెలుగుదేశం పార్టీ నాయకులు మదన్ గౌడ్, మట్టా భవనా కుమార్ గారు, వీరభద్రం గారు విచ్చేశారు. ముందుగా సరస్వతి దేవి పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. స్వచ్ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా ప్రతిజ్ఞ ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకురాలు రాములమ్మ, స్థానికులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తామరపల్లి బాలికల రెసిడెన్షియల్ కళాశాల ఆకస్మిక తనిఖీ

**నరసన్నపేట, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం తామరపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల వసతిగృహం జూనియర్ కళాశాలను డి సి ఓ యశోద లక్ష్మి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం వసతి గృహం కళాశాల పరిసరాలను పరిశీలించిన ఆమె స్టోర్ రూమ్ లో ఉన్న ఆహార పదార్థాలు నాణ్యతను పరిశీలించారు. అనంతరము విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో సమావేశమై



చదువుపై శ్రద్ధ కొనసాగించాలని సూచించారు. అనంతరము అధ్యాపకులతో సమావేశం 100% రిజల్ట్ పొందాలని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు అధ్యాపకులు అందరూ కృషి చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ కృష్ణ తార, వైస్ ప్రిన్సిపల్ అధ్యాపక బృందం, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షలపై అధికారులకు చులకన భావన తగదు

- సైన్స్ పరీక్ష జరుగుతుండగాబి బోధ నేతల కార్యక్రమాలు నిర్వహించడం తగదు ఫ్యాప్టో శ్రీకాకుళం

**శ్రీకాకుళం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ఒకటో తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సంగ్రహణాత్మక పరీక్షలు జరుగుతున్న తరుణంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర (SASA) కార్యక్రమం నిర్వహించమని ఆదేశాలు జారీ చేయడంలో అర్థం లేదని శ్రీకాకుళం ఫ్యాప్టో ఒక ప్రకటనలో ఖండించారు. ఒకవైపు సీరియస్ గా ఉదయం 9.15 నుంచి సాయంత్రం 4.15 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతుండగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన నివారణ, సామాజిక పరిశుభ్రత కొరకు పారిశుధ్య కార్యక్రమాలు, చేతుల కడుగుట, స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ వంటివి పరీక్ష మధ్యలో చేయించాలని రాష్ట్ర, జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు వాట్సాప్ మెసేజెస్ పెట్టడం యాప్ లో అప్లోడ్ చేయమనడం సమంజసం కాదని అన్నారు.శనివారం సైన్స్ పరీక్షలు జరుగుతుండగా మధ్యలో ఇటువంటి బోధనేతర కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు పరీక్షలంటే చులకన భావన ఏర్పడుతుందని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు బోధనేతర కార్యక్రమాలను బహిష్కరణ చేయాలని తెలిపారు. ఈ ప్రకటన చేసిన వారిలో ఫ్యాప్టో చైర్మన్ బమ్మిడి శ్రీరామమూర్తి సెక్రటరీ జనరల్ పడాల ప్రతాప్ కుమార్ తో పాటు ఎం మదనమోహన్,పూజారి హరిప్రసన్న బి వెంకటేశ్వర్లు జీవీ రమణ వి సత్యనారాయణ పి జగన్ మోహన్ రావు ఎల్ బాబురావు ఎస్ అనిల్ కుమార్ బల్లెడ రవి ఎస్వీ రమణ వై వాసుదేవరావు పి కృష్ణారావు పూర్ణిమ దితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

**- తెలుగు, ఇంగ్లీషు భాషలలో స్కాన్ సెంటర్లలో బోర్డులు ప్రదర్శించాలి**

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి హైమవతి**



**అనకాపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం -1994 రూల్స్ 1996 జిల్లా సలహా సంఘం సమావేశం శుక్రవారం ఉదయం 11:00 గంటలకు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డా.ఎం. హైమవతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశమునకు పీసీ & పీఎన్ డీటీ నోడల్ అధికారి, జిల్లా వ్యాధి నిరోదక టీకాల నియంత్రణ అధికారి డా.కె. చంద్రశేఖర్ దేవ్, ఎన్టీఆర్ హాస్పిటల్ ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణులు డా.ఎల్ఆర్ సౌజన్య, పిల్లల వైద్య నిపుణులు, డీఐఎస్ఈ డా.జి. క్రాంతి, అనకాపల్లి ఎన్సీడీపీఓ డా.ఎస్.ఎస్తర్ రాణి, అనకాపల్లి డీఎల్ఓ డా.కె. స్వప్న, అనకాపల్లి ఇన్చార్జ్ డీఎస్ఓ డా.డి.వినోద్ తదితర సభ్యులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం. హైమవతి సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ, పూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించారు. ప్రతి స్కాన్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించాలని, ఐసీఈకి సంబంధించిన అన్ని బ్యానర్స్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశానుసారం ఉండాలని సూచించారు. పి.సి.పి.ఎన్.డి.టి బేర్ ఏక్ట్ బుక్ తప్పనిసరిగా ప్రతి స్కాన్ సెంటర్లో స్కాన్ మిషన్ ఉన్న ప్రదేశంలో ఉండాలని, ప్రతి నెల ప్రతి స్కాన్ సెంటర్ నుంచి ఫోరం- ఎఫ్ రిపోర్టులు, ఇతర స్కాన్స్ సంబంధించినటువంటి రిపోర్ట్ జిల్లా కార్యాలయానికి అందజేయాలని తెలియజేశారు. లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అని బోర్డులు తెలుగు, ఇంగ్లీషు భాషలలో స్కాన్ సెంటర్ రూమ్ లో ప్రదర్శించవలెనని, ధరల పట్టిక అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని సూచించారు. అలాగే స్కాన్ సెంటర్ కి వెళ్ళేటప్పుడు (ఎంటీపీ రిజిస్టర్ చేసిన ఆసుపత్రిలో) ఎంటీపీ రిజిస్టర్లు తప్పనిసరిగా ప్రోగ్రాం ఆఫీసర్లు చూడాలని ఎక్కడైనా గ్యాప్స్ ఉంటే వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. అలాగే జిల్లాలో ఎంటీపీ కేసులు ఎక్కువగా జరగకుండా ఫీల్డ్ లెవెల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ సెంటర్లోనూ పి.సి.పి.ఎస్.డి.టి నామ్స్ ప్రకారం అన్ని మెయింటైన్ చేయాలని ఎక్కడైనా గ్యాప్స్ ఉంటే తనిఖీకి వెళ్లేటప్పుడు తనిఖీ అధికారులు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు అందరూ వారికి కేటాయించిన స్కాన్ సెంటర్ లను తప్పనిసరిగా విధిగా తనిఖీ చేసి నివేదికలు ఇవ్వాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా అధికారిణి ఆదేశించారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రత్యేక సమావేశం

**- రైతు శ్రేయోభివృద్ధి లక్ష్యంగా పలు తీర్మానాలు**



**అచ్యుతాపురం,నవంబర్ 15, మేజర్‌న్యూస్:** పీడీ డీ ఆర్డీఎ ఆదేశాల మేరకు శనివారం అచ్యుతాపురం మండల మహిళా మహాసంఘ కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ పి ఓ) ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి బురాడ రాధ, అధ్యక్షత వహించారు. మండలంలో ఉత్పత్తి అధికంగా ఉండే వరి సాగు, జాగిరి, డ్రై ఫిష్, కూరగాయలు, కిచెన్ గార్డెన్ వంటి రంగాలపై దృష్టి సారించాలని సమావేశంలో తీర్మానించారు. ప్రతి నెలలో రెండు సార్లు సభ్యులు సమావేశమై సంస్థ కార్యకలాపాలను సమీక్షించాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో రైతులకు మార్కెట్ కంటే తక్కువ ధరలకు వ్యవసాయ పనిముట్లు, సీడ్లు, ఎరువులు, ఫెర్టిలైజర్లు అందించే విధానంపై చర్చ జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ద్వారా రైతులకు సాంకేతిక సేవలు, పండించిన పంటలకు మార్కెటింగ్ మరియు ఆన్‌లైన్ వ్యాపార అవకాశాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అచ్యుతాపురం మండల వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ స్థాయి వ్యవసాయ సిబ్బందితో సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ (బి ఓ డి)లోని 15 మంది మహిళా సభ్యులు, ఏపీఎంఎస్ శ్రీనివాసరావు, ఎఫ్‌పీఓ సీసీ కె. పద్మావతి, సీసీలు రాజా, రమేష్, నాగరాజు, సరోజినీ, రాంబాబు, దేముడు, ఆపరేటర్ భవానీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సత్య సాయి, సత్యనారాయణ సామూహిక వ్రతాలు



**దేవరాపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం నాడు పెదనందిపల్లి రావాడ శశి భూషణ్ రావు నిర్మించిన సత్యసాయి వాటర్ ప్లాంట్ ఆవరణలో శ్రీ సత్యసాయి సత్యనారాయణ సామూహిక వ్రతములు ఘనంగా జరిగాయి. కలియుగంలో నామస్మరనే తరునోపాయమని సత్యసాయి సూచించిన విధంగా సేవలు,భజన్లు, వ్రతాలు ,నామ సంకీర్తన మన జీవితంలో భాగంగా ఉండాలని అనకాపల్లి జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు అన్నారు .150 మంది భక్తులు వ్రతాల్లో పాల్గొని సత్యసాయి దివ్య ఆశీస్సులు పొందారని ఆధ్యాత్మికంగా మనందరం సత్యసాయి చూపిన మార్గంలో పయనించి జీవితాలను సుగమమం చేసుకోవాలని సత్య సేవా సంస్థల జోన్ ఇంచార్జ్ సి హెచ్.వి.రవిశంకర్ అన్నారు .విశాఖపట్నం జిల్లా ఆధ్యాత్మిక మహిళా సమన్వయకర్త ఎస్ రాధ సత్యసాయి వ్రతాన్ని జరిపించి సత్యసాయి జీవిత విశేషాలను లీలలను సేవా మరియు పూజల యొక్క విశిష్టతను తెలియజేశారు. వ్రతములు చేసుకోవడానికి కావలసినటువంటి అన్ని రకములైనటువంటి సదుపాయాలను శశిభూషణ్ సమకూర్చారు. సత్య సాయి దత్తత గ్రామమైన వాలాబు గిరిజన గ్రామం నుండి 100 మందికి పైగా గిరిజనులు ఈ సత్యసాయి దివ్య వ్రతాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెదనందిపల్లి గ్రామంలోని సత్యసాయి భక్తులు, సాయి సేవా సమితి హైదరాబాద్ కు చెందిన భక్తులు, జిల్లా గ్రామసేవ ఇంచార్జ్ సుధాకర్ మౌళి, జోన్ భజన ఇంచార్జ్ గురన్నా చారి, జూరెడ్డి రాము, పెంటారావు ,జగన్నాథం, గోవిందు, నూకరాజు, బాల వికాస్ విద్యార్థులు, మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## దేవరాపల్లి గ్రామసభలో ఉపాధి పనులపై సమీక్ష



**దేవరాపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని సంపద తయారీ కేంద్రంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారిణి, డిడిఓ మంజుల వాణి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులైన కాల్వలు, చెరువులు, రోడ్లను గుర్తించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం సంపద కేంద్రాన్ని పరిశీలించారు. హరిత రాయబారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.వి సువర్ణ రాజు, ఆర్ బ్ల్యూ ఎస్ ఏఈ చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కళ్యాణ్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర కార్యక్రమం



**దేవరాపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ, తామరబ్బా, గరిసింగి గ్రామాల్లో టిడిపి నాయకులు స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు వివిధ గ్రామాల్లో నాయకులు పాల్గొనడం జరిగింది గ్రామస్తులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడానికి తమ వంతు బాధ్యతగా ఉండాలన్నారు. తామరబ్బాలో గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, బోయిల కింతాడలో మాడుగుల నియోజకవర్గ తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరావు, గరిసింగి ప్రభుత్వ పాఠశాలలో గట్రెడ్డి కొండలరావు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ప్రెసిడెన్షియల్ స్కూల్ ఈ రోజున తమ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినది. వార్షిక దినోత్సవ వేడుకను "ఒడిస్సీ 2025: ఎక్స్‌ప్లోరింగ్ న్యూ హారిజన్స్" పేరిట శనివారం సాయంత్రం పోర్ట్ కళావని స్టేడియంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ కమాండర్ అనిరుద్ధ రాయ్, గౌరవ అతిథిగా సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు, ప్రత్యేక అతిథిగా హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ ఖత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల్లో భాగస్వామ్యం పెంచుకోవాలని ఎంచుకున్న రంగాలలో లక్ష్యాలు ఏర్పరచుకొని రాణించాలన్నారు. సభా అధ్యక్షత వహించిన పాఠశాల డైరెక్టర్, కార్యదర్శి డి.ఎస్. ఆనంద్ దంపతులు, గుర్వంష్ సింగ్ ఆనంద్, దివ్‌ఙ్యోత్ సింగ్ ఆనంద్ మాట్లాడుతూ నూతన అన్వేషనల దిశగా అభివృద్ధి పథంలో ప్రెసిడెన్షియల్ స్కూల్ ను ముందుకు తీసుకెళుతున్నట్టు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా అధునాతమైన బోధన పద్ధతులు పాటిస్తున్నామన్నారు. మెరుగైన వసతులు, నైపుణ్యం గల బోధన సిబ్బందితో ప్రెసిడెన్షియల్ స్కూల్ విజయవంతంగా నడుపుతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా " అయిగిరి నందిని " నృత్య ప్రదర్శన, భారతదేశ సాంస్కృతిక కళల విశిష్టతలను ప్రతిబింబించే "ఇన్క్రెడిబుల్ ఇండియా - ఎ కన్ఫ్లూయెన్స్ ఆఫ్ ఇండియన్ ట్రెడిషన్స్ & డ్యాన్సెస్" మరియు "డిస్నీ పరేడ్ " బాల్యదశ అద్భుతాలతో నిండిన ఊహాత్మకత వర్ణనాత్మకమైన



# పలాస నూతన మున్సిపల్ కమీషనర్ గా : శ్రీనివాసులు



**పలాస, నవంబర్ 15, మేజర్న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కు నూతన కమిషనర్ గా ఇ శ్రీనివాసులు శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపాలిటీలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ పదోన్నతి పై పలాస మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. గతంలో పని చేసిన ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు సొంత ప్రాంతానికి వెళ్ళి పోయినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు, పాలక వర్గం తోపాటు అధికారులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి చేస్తామని శ్రీనివాసులు స్పష్టం చేసారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు కు పురపాలక సంఘ అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.

# వెంకన్న బహుళ ఏకాదశి దర్శనం...

**నరసన్నపేట, నవంబర్ 15, మేజర్న్యూస్:** నరసన్నపేట శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక బహుళ ఏకాదశి శనివారం సందర్భంగా విశేష అలంకరణలో స్వామి వారి దర్శన భాగ్యం భక్తులు కల్పించారు. ఆలయ ప్రధాన చామర్తి సాయి కృష్ణమాచార్యులు విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా అర్ధ ఏకహమహోత్సవం ( భగవన్నామ సంకీర్తన ) భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు



# రోడ్లపై సంచరించే మానసిక రోగుల సమాచారమివ్వండి

**- పట్టణ సీఐ ప్రేమ్ కుమార్**



**అనకాపల్లి, నవంబర్ 15, మేజర్న్యూస్:** పట్టణ ప్రాంతాలలో రోడ్లపై సంచరించే మానసిక రోగుల గురించి సమాచారం తెలిసినట్లయితే తెలియజేయాలని అనకాపల్లి పట్టణ ఇనస్పెక్టర్ జీ ప్రేమ కుమార్ అన్నారు. ఎస్ఐ కె సంతోష్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఏ మురళీ, మనోభందు ఫౌండేషన్ సభ్యులు ఎల్.బాల, సురేష్ లతో కలిసి శనివారం అనకాపల్లి పట్టణ ప్రాంతములో రోడ్డులపై సంచరించు మానసిక స్థితి బాగాలేని, అనారోగ్య, నిరాధారణకు గురైన నలుగురు మగ వ్యక్తులను చేరదీసి వారికి ఆరోగ్య రక్షణ, పునరావాసం గురించి, వారికి సరియైన వైద్య సహాయం, మంచి ఆహారం అందించే విధంగా వారిని పై సభ్యులకు అప్పగించి తదుపరి విశాఖపట్నం మానసిక వైద్యశాలలో చేరవేయడం జరిగినదన్నారు. వారిని అనారోగ్య దశ నుండి మానసిక ఆరోగ్య దిశ వైపు తీసుకువెళ్లి, వారిని వారి కుటుంబ సభ్యుల వద్దకు లేదా నిరాధారణకు గురైతే తగిన ఆశ్రమాలకు చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ సేవా కార్యక్రమంలో పోలీసు శాఖ సహకారం సేవా సంస్థలకు అందించడమైనదన్నారు. ప్రజలు రోడ్లపై సంచరించే మానసిక రోగుల సమాచారమివ్వాలని, మీరు సంప్రదించవలిసిన నెంబర్లు ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9490737758, రెడ్ క్రాస్ సొసైటీ 6300494020, 9391550659 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నడసంద్ర లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర



**మెలియాపుట్టి. నవంబర్ 15. మేజర్ న్యూస్:** ఆరోగ్యవంతమైన బాల్యంతో సమాజం ప్రగతి సాధిస్తోందని ప్రతి ఒక్కరూ పాఠశాల విద్యార్థి దశ నుంచే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అధికారులు నాయకులు తెలిపారు. శనివారం మెలియాపుట్టి మండలంలోని నడసంద్ర పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా హ్యాండ్ వాష్ అలవాటుగా చేసుకోవాలని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగస్వాములు అవుతామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాణమోహనరావు, ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్, ఉపాధి ఏపీఓ రవి, ఎంఈఓ ఎం పద్మనాభరావు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు. సి.లో బిర్సా ముండా జయంతి



**మెలియాపుట్టి, నవంబర్ 15, మేజర్ న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని మర్రిపాడు సి గ్రామ సచివాలయం లో శనివారం ఆదివాసీల ఉద్యమ నాయకుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎంపీడీవో పీ. నరసింహ ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ..భారత గిరిజన సమాజానికి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి నిచ్చిన బిర్సా ముండా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సచివాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి విరాళం



**పరవాడ ,నవంబర్ 15, మేజర్న్యూస్:** వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి ఈ. బోనంగి గ్రామ కాపురస్థులు ( ఎలక్ట్రికల్ లైన్మెన్) నాగ అప్పలనాయుడు లోవకుమారి దంపతులు ఈ. బోనంగి శ్రీ భూ సమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణం కొరకు 10,116 విరాళం చైర్మన్ గోవిందుకు అందజేశారు. వీరికి ఆలయ కమిటీ తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణ ఆచార్యులు వారు, ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామ గోవిందరావు, కమిటీ మెంబర్స్ సత్యనారాయణ,శేఖర్,ధనరాజు, తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన



**మెలియాపుట్టి, నవంబర్ 15, మేజర్న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న శాఖా గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు శనివారం ఆయా గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయాధికారి అనురాధ ఆధ్వర్యంలో పిల్లలకు విజ్ఞాన్ని అందించే పుస్తకాలు కథలు, జనరల్ నాలెడ్జ్, ప్రయోగాలు, వేదిక గణితం, జాతీయ నాయకుల జీవిత విశేషాలు, కథలతోపాటు విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రూప్స్ పుస్తకాలు, డీఎస్సీ, రైల్వే, బ్యాంకింగ్ వాటికి చదివే పుస్తకాలను ప్రదర్శించారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో ఎంపీడీవో ,అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. .నరసింహ ప్రసాద్,ఎంఈఓ పద్మనాభం , ఈసి టి ఆదినారాయణ, బిటి నాయుడు, హై స్కూల్ హెచ్ఎం మహాలక్ష్మి యూపీ స్కూల్ హెచ్ఎం గోవిందరావు , నలంద పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ప్రతాప్ , ఉపాధ్యాయులు అనిల్ కుమార్, స్వాతి, హైమ, లీడర్స్ ప్రియాంక, సాత్విక ,గణేష్, సహాయకురాలు హేమలత, నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు వితరణ

**- చేతన ఫౌండేషన్ ఉదారత**




**పలాస, నవంబరు 15, మేజర్న్యూస్:** చేతన ఫౌండేషన్ (విజయనగరం) ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను వితరణ చేసారు. రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న షిరిడి సాయిబాబా ధ్యానమందిరం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన జిల్లాతో పాటు ఒడిసా రాష్ట్రం గంజాం,గజపతి జిల్లాలకు చెందిన దివ్యాంగులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఫౌండర్ కేశవకృష్ణ మాట్లాడుతు దివ్యావంగులు ఎంతో మంది ఉన్నారని, వారందరికీ ఉదారంగా సేవచేయడానికి తాము ఫౌండేషన్ ఏర్పాటు చేసామన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగుడు తనకాళ్లపై తాను నిలబడి సమాజంలో ఎదురొడ్డాలనే ఉద్దేశంతో దీన్ని స్థాపించడం జరిగిందన్నారు. దివ్యాంగులు తమకు పరిచయం అయితే చాలని, వారందరికీ ఉచితంగా కృత్రిమ అవ్యవయాలు అందిస్తామని స్పష్టం చేసారు. తమ సంస్థలో దీనితో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గాయత్రి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు మాట్లాడుతు ఎవరికీ చెప్పుకోలేక అనేక మంది దివ్యాంగ లు ఇంటికే పరిమితం అయిపోతున్నారని, అటువంటి వారిని గుర్తించి కృత్రిమ అవయవాలు అందించడానికి తాము తోడ్పాటు ఇస్తామన్నారు. అనంతరం కృత్రిమ అవయవాలు పొందిన వారితో నేరుగా నిర్వాహకులు మాట్లాడి వారి సాదకబాధలు అడిగి తెలుసుకున్నారు. వారికి సంస్థ తరుపున ఇంకా ఏమైనా సహాయం కావాలో అడిగి తెలుసుకున్నారు. మల్లారెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు,మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థలు పాలుపంచుకున్నాయి. కార్యక్రమంలో సీతారామ్,సురేష్,మిశ్రా,రాపర్తి జగదీష్ పాల్గొన్నారు.

## జాలంపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



**వి మాడుగుల, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో ఇన్చార్జి ఇఓపిఆర్డి పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడానికి గ్రామస్తులకు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు చుట్టూ ఉన్న పరికరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ యు రమేష్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఎంఎల్పిహెచ్ పి వసంత అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపమాక వెంకన్నను దర్శించికున్న హేటిరో చైర్మన్ పార్థసారథి రెడ్డి



**నక్కపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ఉపమాక వెంకన్నను హెటిరో పరిశ్రమ అధినేత రాజ్యసభ సభ్యులు, టీటీడీ దేవస్థానం మాజీ సభ్యులు, బండి పార్థసారథి రెడ్డి స్వామివారి ని దర్శించుకున్నారు. శనివారం తెల్లవారుజామున స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. వీరికి దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద వీరికి వేద ఆశీర్వచనము, స్వామివారి శేష వస్త్రము ప్రసాదములు అందచేశారు. వారి వెంట డైరెక్టర్లు సాంబిరెడ్డి, మోహన్ రెడ్డి ఉన్నారు.

## నక్కపల్లి సంతలో షెడ్లు నిర్మాణానికి శంకుస్థాపన



**నక్కపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** నక్కపల్లి వారపు సంతలో 60 షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నియోజకవర్గం లో డెక్కన్ పరిశ్రమ,హెటిరో పరిశ్రమ సి.యస్ ఆర్ నిధులుతో షెడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు పాయకరావుపేట టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. సుమారు 50 లక్షలుతో 60 షాపులకు సరిపడ రెండు షెడ్లు నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమము లో మ%శీ%డల టిడిపి అధ్యకులు గింజాల లక్ష్మణరావు, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, వైస్ ఎంపీపీ నానాజీ, రాజు,మాజీ జెడ్పీటీసీ కొండబాబు, నాయకులు లోవరాజు , అయినంపూడి అప్పలరాజు, బంగార్రాజు పాల్గొన్నారు.

## అనధికారిక పార్కింగులకు జరిమాన



**అనకాపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, డీఎస్పీ శ్రావణి ఆదేశాలు మేరకు అనకాపల్లి టౌన్ పరిధిలో గల ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ఆర్టీసీ కాంప్లెక్స్, ఎన్టీఆర్ హాస్పిటల్, రైల్వేస్టేషన్ తదితర పబ్లిక్ ప్రాంతాల్లో అనధికారిక పార్కింగ్ పెడుతున్న వాహనాలకు శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి జరిమాన విధించామని అనకాపల్లి ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ, ఎస్ఐ శేఖరం సంయుక్తంగా తెలియజేశారు. 31 వాహనాలకు 1535 రూపాయల చొప్పున రూ.20,085 ఫైన్స్ వేయడమైనదన్నారు. గత కొంతకాలంగా అనధికారిక పార్కింగులకు ఫైన్స్ విధించడం జరుగుతుందని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## అచ్చుతాపురం ఇన్చార్జ్ తహసిల్దారగా కె వరహాలు

**అచ్చుతాపురం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం నూతన తహశీల్దార్ గా ఎలమంచిలి తహసిల్దార్ ను ఇన్చార్జి తాసిల్దార్ గా కే వరహాలు ను నియమించారు



అచ్చుతాపురం తహసీల్దారిగా విధులు నిర్వహించిన జి సత్యనారాయణ బోగాపురం భూ వివాదములో కలెక్టరేట్ కు బదిలీ అయినట్టు ఉత్తరాలు జారీ అయ్యాయి అచ్చుతాపురం తహసీల్దార్ గా కె వరహాలను ఇంచార్జ్ గా నియమించారు అయినా బాధ్యతలు తీసుకున్నారు.

## 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలకు శ్రమించండి

**రావికమతం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలకు విద్యార్థినులు కృషి చేయాలని జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి పిలుపునిచ్చారు.



మండల కేంద్రం బిసి వసతి గృహాన్ని ఆమె శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు పరిశీలించారు నిర్మాణ పనులు వేగవంతం చేసి వినియోగానికి సిద్ధం చేసే విధంగా కాంట్రాక్టర్ ను చైతన్యవంతం చేయాలని మెట్రిన్ లలితకు సూచించారు పదవ తరగతి పరీక్షలకు ఇప్పటినుంచి . కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు.

## కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పర్యటన

అచ్చుతాపురం నవంబర్ 15 మేజర్ న్యూస్: అచ్యుతాపురం సెజ్‌లోని బ్రాండిక్స్‌ను సందర్శించిన గోయల్, హెూం మంత్రి వంగలపూడి అనిత, కొల్లురవింద్ర, అనకాపల్లి ఎం.పి సిఎం రమేష్,యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర



రహదారుల అభివృద్ధి చైర్మన్ ప్రగాఢ నాగేశ్వరరావు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎస్పీ తుహిన్ సిన్హా,కంపెనీ ప్రతినిధులు. మంత్రులకు ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గ సుందరపు విజయ్ కుమార్ ఘన స్వాగతం పలికిన కంపెనీ ప్రతినిధులు. బ్రాండెక్స్ కెంపెనీలో కార్మికులు యోగక్షేమాలు అండగా ఉంటాం అడిగితెలుసుకున్న మంత్రులు. అన్ని విధాల కార్మికులకు అండగా ఉంటాం.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### - ఎస్ ఐ వి. సత్యనారాయణ



**దేవరాపల్లి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి,విద్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచాలని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ ఐ వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని తెనుగుపూడి అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసైతే భవిష్యత్తు అంధకారంగా మారుతుంది అన్నారు కష్టపడి విద్యను అభ్యసించినట్లయితే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చు అన్నారు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు హితవు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, పి ఈ టి తరుణ్ కుమార్,ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

### - రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అచ్యుతాపురం లో ఎస్ ఇ జడ్ నందు ఉన్న బ్రాండిక్స్ కంపెనీలో కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు పీయూస్ గోయల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు.

## టి అర్జాపురం స్మశాన వాటికలో నీళ్ల ట్యాంకు నిర్మాణం



**రావికమతం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో టీ అర్జాపురం గ్రామ స్మశాన వాటికలో సర్పంచ్ మడగల అర్జున సొంత నిధులతో నిర్మించిన నీళ్ల ట్యాంకును శనివారం ప్రారంభించారు. స్మశాన వాటికలో అంత్యక్రియలకు అవసరమైన నీటి సౌకర్యం, అంత్యక్రియలో పాల్గొన్నవారు స్నానం చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ గుర్తించారు. నీళ్ల ట్యాంకు విద్యుత్ నీటి పంపు, స్నానాలు చేసేందుకు కుళాయిలు ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు మంజూరుకు నిబంధనలు అనుకూలించ నందున తన సొంత నిధులు రెండు లక్షల 50 వేల రూపాయలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేశారు. దీనిని శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని నమ్ముకున్నవారు మోసపోరు

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ప్రకృతిని నమ్ముకున్నవారు మోసపోయినట్టు చరిత్రలో లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు విశాఖపట్నం రుషికొండ లోని ఓ ప్రైవేట్ హోటల్ లో జరిగిన గిరిజన స్వాభిమాన ఉత్సవాలు, దర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమాల్లో రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి తో పాటుగా ముఖ్య అతిథిగా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. అంతకుముందు సంప్రదాయ గిరిజన నృత్యాలు, డప్పులతో కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఆదివాసీ లతో కలసి నృత్యం చేశారు. ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. గిరిజన తెగల వేషధారణతో చిన్నారుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. దర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ.. ఆయన గిరిజనులకే కాదు.. దేశం యావత్తుకు స్ఫూర్తి అని స్పష్టం చేశారు. చరిత్రలో గిరిజనుల పాత్ర స్ఫూర్తివంతమైనదని గుర్తు చేసిన రామ్మోహన్ నాయుడు.. బిర్సా ముండా జీవితం అందుకు నిదర్శనం అని తెలిపారు . గిరిజనులు సమాజానికి దగ్గరగా ఉండాలి అని ప్రధాని మోదీ ఆలోచన అని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. బ్రిటీష్ కాలంలో వాళ్ళకి వ్యతిరేకంగా స్వతంత్ర సమరయోధులకు సమానంగా పోరాటం చేసిన కీర్తి బిర్సా ముండా కు సొంతమని.. 25 ఏళ్లకే అమరుడైన బిర్సా ముండా.. దేశ భక్తిలో ధీరత్వాన్ని పరిచయం చేశారని గుర్తు చేశారు. గిరిజన హక్కులు, భూ హక్కులు, స్వాతంత్రం కోసం ఎనలేని పోరాటం చేశారని తెలిపారు. చరిత్ర చేసిన కొన్ని తప్పులలో ఇలాంటి వారికి చోటు ఇవ్వకపోవడం ఒకటి అయితే.. వారిని గుర్తు చేసే ప్రయత్నం ప్రధాని మోదీ తీసుకున్నారని రామ్మోహన్ నాయుడు అన్నారు. బిర్సా ముండా ఆశయాలను స్ఫూర్తి తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ వందకు నూట ఏభై శాతం పనితీరుతో దూసుకుపోతోందని.. ఈ అయిదేళ్లలోనే గిరిజన సంక్షేమం విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఇప్పటికే రెండు అవార్డులు రాష్ట్ర గిరిజన శాఖ తీసుకోవడం ఇందుకు నిదర్శనం అని అన్నారు. గత రాష్ట ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్రంలో గిరిజనులు ఇబ్బంది పడ్డారని.. ఎంపీగా తాను గతంలో ఉన్నప్పుడు గిరిజన సంక్షేమం విషయంలో పార్లమెంట్ లో ప్రశ్నలు వేసి విసు్త పోయేవాడిని అని.. రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి కోసం కనీస ప్రయత్నం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కానీ, ఎంపీలు కానీ చెయ్యాలేదని ఆరోపించారు. కానీ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి నారా లోకేష్ ల మొదటి ప్రయారిటీ గిరిజన సంక్షేమ శాఖపై ఉందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే గిరిజనులు ముందుండాలని అన్న రామ్మోహన్ నాయుడు.. 600 కోట్ల రూపాయలు రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల కోసం కేంద్రం ఖర్చు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గిరిజన తెగలు సంప్రదాయాలకు చిరునామాలు అని కితాబిచ్చిన రామ్మోహన్ నాయుడు.. ప్రతీ తెగకు సంస్కృతి, సంప్రదాయం, భాష వారిని మిన్నగా మార్చుతున్నాయని.. వీటిపై ఒక రీసెర్చింగ్ డిపార్ట్మెంట్ ఏర్పాటు కావడం శుభ పరిణామం అని అన్నారు. భవిష్యత్ తరాలకు కూడా ఈ సంప్రదాయాలు చేరే అవకాశం ఉందని అన్నారు. పాశ్చాత్య సంస్కృతి వైపు వెళ్తున్న మనం...మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు ఎన్టీఆర్.. గిరిజనుల అభ్యున్నతికి తొలి అడుగు వేశారని.. దానిని చంద్రబాబు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని అన్నారు. గిరిజనుల బలవర్ధకమైన ఆహారం చిరు ధాన్యాలు, రాగులు, జొన్నలను నేడు ప్రపంచం మొత్తం అలవాటు చేసుకుంటోందని అన్నారు. ప్రకృతిని నమ్ముకున్న వ్యక్తి మోసపోడని.. నేడు విశాఖలో జరుగుతున్న పార్ట్నర్షిప్ సమ్మిట్ లో సైతం ఎక్కువ పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ పైనే వచ్చినట్టు గుర్తు చేశారు. పెట్టుబడుల ప్రవాహానికి కూడా గిరిజనులే స్ఫూర్తి అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ శక్తిని గిరిజనులు అంతా వినియోగించుకోవాలని.. అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా గిరిజన యువత అందరూ నైపుణ్యాలను సంపాదించాలని అన్నారు. క్రీడల్లో రాణించాలని.. గిరిజన సంప్రదాయ క్రీడ ఆర్చరీలో ఎక్కువ మంది రావాల్సిన అవశ్యకతను వివరించారు. గిరిజనుల



ఉత్పత్తులకు నేడు మంచి డిమాండ్ ఉందని.. అతిథులకు సత్కార సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డుతో పాటు అరకు కాఫీని అందిస్తున్నారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఆవరణలో స్పీకర్ ఓం బిర్లా సహకారంతో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని.. ఇప్పుడు అందరికీ అరకు కాఫీ అలవాటు అయిపోయిందని అన్నారు. ఇలాంటి మంచి ఉత్పాదనలు వందలు వేలు గిరిజనుల నుండి రావాలని అన్నారు. ఇందుకు కేంద్రం నుండి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ - కామర్స్ రంగంలో కూడా తమ ఉత్పత్తులను విరివిగా అందుబాటులో ఉంచాలని కోరారు. రాష్ట్ర కీర్తిని మరో మెట్టు ఎక్కిస్తున్న భోగాపురం ఎయిర్పోర్ట్ కు అల్లూరి సీతారామరాజు పేరును చంద్రబాబు పెట్టినట్టు గుర్తు చేసిన రామ్మోహన్ నాయుడు.. భవిష్యత్ లో లక్షల మందితో నిత్యం రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో నిత్యం మన్యం వీరుని పేరును తలుస్తారని తెలిపారు. ఇది గర్వకారణం అని అన్నారు. గుమ్మడి సంధ్యా రాణి తన తండ్రి సమయంలో రాజకీయాల నుండి స్ఫూర్తి పొందినట్టు గుర్తు చేసిన రామ్మోహన్ నాయుడు.. గిరిజన సంక్షేమ శాఖను ఆమె సమర్ధవంతంగా నడుపుతున్నారని తెలిపారు. చిన్న వయస్సులో పెద్ద బాధ్యతను తమపై వేశారని.. ఒకప్పుడు కేంద్ర మంత్రి అంటే తలలు పండిన వారే ఉండేవారిని... నేడు యువతకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా తనలాంటి వారికి అవకాశం లభించిందని అన్నారు. లభించిన ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగిస్తూ దేశంలో ఏవియేషన్ రంగం రూపురేఖలు మార్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రవణ్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ డైరక్టర్ సమిథా సింగ్, కలెక్టర్ హరేందిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు అందరూ భాగస్వాములు కావాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే పరిశుభ్రత కార్యక్రమాన్ని ఈ రోజు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుని బాధ్యత అని, పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ఆరోగ్యకరమైన పని సంస్కృతికి దారితీస్తుందని పేర్కొన్నారు. అందరూ తమ పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరేట్ కార్యాలయం లోపలి, బాహ్య ప్రాంగణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ చురుకుగా పనిచేయాలన్నారు. పరిశుభ్రతను అలవాటుగా మలచినప్పుడే మనం స్వర్ణాంధ్ర సాధనలో ముందడుగు వేయగలం అని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం మరియు పరిసరాల్లో శుభ్రతా చర్యలు చేపట్టారు. అధికారులు, సిబ్బంది అందరికీ క్రమం తప్పకుండా పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి. రామారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ వాసు నాయుడు, పలు సెక్షన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలకు నిలియంగా ఫార్మా తుక్కు దుకాణాలు

**- ఫార్మా వ్యర్థాలు మండడంతో తీవ్రమైన కాలుష్యం**

**పరవాడ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ఫార్మా పరిశ్రమ ల నుండి సేకరించిన రసాయన డ్రమ్ములు వంటి వాటిని తుక్కు వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు స్కాప్ యార్డ్ లో పడేయడంతో సరైన రక్షణ లేకపోవడం కారణంగా తరచూ ప్రమాదాల జరుగుతున్నాయి. శనివారం ఫార్మసీటి సమీపంలో



లంకెలపాలెం వద్ద అక్రమంగా వ్యర్థ రసాయనాలతో కూడిన డ్రమ్ములు ను రక్షణ జరిగిన తీసుకోకుండా బయట వేయడంతో వాటికి నిప్పు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు వ్యర్థ చదివి తీవ్రమైన పొగ రావడంతో వాయు కాలుష్యం ఏర్పడింది. సమీపంలో ఉన్నటువంటి ప్రజలు తీవ్ర రసాయనాల వాసనకు తరచూ ఫార్మా పరిశ్రమల నుండి వ్యర్థ పదార్థాలతో కూడిన రసాయనాలను డ్రమ్ములు వంటి వాటిని సేకరిస్తున్న తుక్కు వ్యాపారులు రక్షణ చర్య లేకుండానే బయట పడేయడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్న సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంతో కాలుష్యం పెరిగిపోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టం వచ్చినట్లు ఫార్మాపరిశ్రమల ప్రాంతాలలో ఇనుపుతుక్కు వ్యాపారం ప్రారంభించడం, ఫార్మా విత్తర సాయినాథ్రములు వంటి వాటిని కూడబెట్టడం చేస్తూ ఉండడంతో వాటినుండి వచ్చే విషవాయువులకు సమీప ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలు వాయి కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. ఫార్మా వ్యర్థాల అక్రమ నిలబలపై ఇనప తు క్కు దుకాణాలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. ఇనుప తుక్కు దుకాణాలలో మంటల వ్యాప్తి చెందిన తర్వాత అగ్నిమాపక శాఖ అధికారులు తమ వాహనాలతో వచ్చి మంటలను ఆర్పి వేస్తున్నారు. తప్ప కాలుష్యం కు కారణమవుతున్న వారిపై చర్యలు మాత్రం తీసుకోవడానికి వెనకంజు వేస్తున్నారు. ఫార్మా వ్యర్థాలు సేకరిస్తున్న ఇనుపుతోక్కు దుకాణాలపై కాలుష్యంత్రణ మండలి, పరిశ్రమల శాఖ అగ్నిమాపక శాఖ పోలీస్ వంటి శాఖల నుండి అధికారులు తరచూ దాడులు చేసి వాటిని సరైన రక్షణ చర్యల మధ్యనే ఉంచే విధంగా జరిగిన తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు



**అరకులోయ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గిరిజన ఉద్యమ నేత భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆదివాసీల ఆత్మగౌరవ పతాక సూచకంగా ఈ వేడుకలను స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు నిర్వహించారు. గిరిజన ప్రజా ప్రతినిధులను, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందిని ప్రత్యేకంగా కార్యాలయానికి ఆహ్వానించి వారి సమక్షంలో ఆదివాసీ సమర వీరుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరిపారు. జన్ జాతీయ గౌరవ్ దివాస్ ఆదివాసి హక్కుల పోరాట యోధుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో బిర్సా ముండా కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు కమ్మిడి. అశోక్ మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాల పరిరక్షణకు బిర్సా ముండా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. నీరు, అడవి, భూమి నినాదంతో పోరాడి బిర్సా ముండా ఆదివాసీల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచిపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్కీ పంచాయితీ సర్పంచ్ పాడి. రమేష్, ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి ఉదయ్ భాస్కర్, నాయకులు నరసింహమూర్తి, పూర్ణచందర్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మార్కెట్‌గా ఏవియేషన్

- 140 కోట్ల మంది భారతీయులకు అందుబాటులో పౌర విమానయానం
- పెట్టుబడులకు ముందుకు రావాలి
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రోత్ స్టోరీకి హబ్‌గా ఏవియేషన్ రంగం త్వరలో మారబోతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మార్కెట్‌గా విమానరంగం ఉందని, ఇకపై విమాన ప్రయాణం విలాసవంతులకే కాకుండా సామాన్యులకు కూడా అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. శనివారం ఏయూ గ్రౌండ్స్ లో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్లీనరీ సెషన్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అపారమైన సంతోషాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడుల విలువలోనే కాకుండా, పాల్గొన్న ప్రతి ఒక్కరూ చూపిన నిబద్ధత, కృషి వల్లే ఈ సదస్సు నిజమైన విజయాన్ని సాధించిందని ఆయన తెలిపారు. ఈ విజయం వెనుక చంద్రబాబు నాయుడు స్ఫూర్తి ఉందని అన్నారు. 75 ఏళ్ల వయసులో కూడా ఆయన అదే ఉత్సాహం, నిబద్ధతతో పనిచేయడం తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. భారత ప్రధాని దార్శనిక నాయకత్వంలో గత 11 ఏళ్లలో భారతీయ ఏవియేషన్ రంగం ప్రపంచంలో మరే దేశం చూడనంతటి విజయాన్ని సాధించిందని అన్నారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఏవియేషన్ మార్కెట్‌గా ఎదిగిందని, 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉండగా, నేడు ఆ సంఖ్య 164కు పెరిగిందని, ఈ అపారమైన వృద్ధి ప్రధాని గారి దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. 2014లో రోజుకు సుమారు 1.8 లక్షల మంది దేశీయ ప్రయాణీకులు ఉండేవారని, నేడు, సగటున రోజుకు 4.6 లక్షల మంది దేశీయ ప్రయాణీకులు ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ఇది దాదాపు మూడు రెట్లు అధికమని, నవంబర్ 10న ఏకంగా 5.3 లక్షల మంది ప్రయాణీకులు ఒక్క రోజులోనే ప్రయాణించారని, ఇది ఒక రికార్డు ఘనత అని మంత్రి ప్రకటించారు. ఈ వృద్ధిని ఇలాగే కొనసాగిస్తూ, 10% నుండి 12% వృద్ధి రేటును సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వృద్ధిని కొనసాగించడంతో పాటు ప్రయాణీకులకు మెరుగైన సేవలు, తయారీ వ్యవస్థ భవిష్యత్తు సాంకేతికతలతో ఈ రంగాన్ని సంస్కరించడానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వివరించారు. గత 10 ఏళ్లలో విమాన ప్రయాణాలు, ప్రయాణీకుల సంఖ్య, అంతర్జాతీయ విమానాల సంఖ్య, దేశీయ విమానాల సంఖ్య దాదాపు రెట్టింపు అయ్యాయన్నారు. 2014లో 6.7 కోట్ల నుండి 2024లో 7.2 కోట్లకు పెరిగారని చెప్పారు. అంతర్జాతీయ ప్రయాణికులు 2.5 కోట్ల నుండి 7.2 కోట్లకు పెరిగారని గుర్తుచేశారు. దేశీయ విమానాలు: 2014లో 6 లక్షల నుండి 2024లో 11 లక్షలకు పెరిగాయని, ప్రస్తుతం ఉన్న 164 ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్యను మరింత పెంచడానికి, సామర్థ్యాన్ని విస్తరించడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించే విధానాన్ని మార్చి హబ్-అండ్-స్పోక్ మోడల్ వైపు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా వంటి మెట్రోపాలిటన్ ఎయిర్‌పోర్ట్‌లు ప్రధాన హబ్‌లుగా ఉంటాయని అన్నారు. ఇతర ఎయిర్‌పోర్ట్‌లు ఈ ప్రధాన హబ్‌లకు అనుసంధానంగా పనిచేస్తాయని చెప్పారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్ట్‌లను వాటి పరిమాణం మరియు అవసరాల ఆధారంగా మెగా,మీడియం, స్మాల్ స్కేల్ ఎయిర్‌పోర్ట్‌లుగా ఉండబోతున్నట్లు వివరించారు. ఎక్స్‌ప్రెస్ డెలివరీ ద్వారా 24 గంటల్లో వస్తువులు డెలివరీ అయ్యే విధానాన్ని తీసుకురావాలంటే, ఎయిర్ కార్గో మోడల్‌ను మెరుగుపరచాలని, భవిష్యత్తులో కార్గో ఎయిర్‌పోర్ట్‌లను ప్రత్యేకంగా ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు చెప్పారు. కార్గో రవాణాను ఆర్థికంగా లాభసాటిగా మార్చడానికి, యు.ఎస్. లోని ఫెడెక్స్ లాగా, కార్గో కోసం ప్రత్యేక విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన కొన్ని ప్రాంతాలను ప్రత్యేకంగా కార్గో ఎయిర్‌పోర్టులుగా మారుస్తామని చెప్పారు. ఒక జిల్లా - ఒక విమానాశ్రయం - ఒక ఉత్పత్తి కాన్సెప్ట్ తరహాలోనే, ప్రతి ఎయిర్‌పోర్ట్ చుట్టూ ఉన్న ప్రాంతంలో అత్యుత్తమమైన ఒక ఉత్పత్తిని గుర్తించి, ఆ ఉత్పత్తికి అనుగుణంగా కార్గో ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఉడాన్ యాత్రిక్ కేఫ్ ద్వారా తక్కువ ఆదాయ వర్గాల ప్రయాణీకులు కూడా ఎయిర్‌పోర్టులలో ఆహారం కొనుగోలు చేయగలిగేలా, తక్కువ ధరలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి ఈ కేఫ్‌లను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో ప్రారంభించిన మొదటి కేఫ్ అత్యంత విజయవంతమైందని, దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టులలో వీటిని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రయాణీకులు ఉచితంగా పుస్తకాలను తీసుకొని చదువుకుని తరువాత గమ్యస్థానం ఎయిర్‌పోర్టులో ఉన్న డ్రాప్-డౌన్ ర్యాక్‌లో తిరిగి పెట్టేలా భువనేశ్వర్ ఎయిర్‌పోర్టులో ప్రారంభించడం జరిగిందని అన్నారు. దీనివల్ల పుస్తకాలు కొనే అవసరం ఉండదని తెలిపారు. భారతదేశంలో దాదాపు 400 నుండి 500 %మీవీజు%లు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు) ఉన్నాయని, ఇవి ఎయిర్‌బస్, బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ వంటి కంపెనీల ఎయిర్‌క్రాఫ్ట్ తయారీకి అవసరమైన ప్రపంచ ప్రమాణాల ఉత్పత్తులను సరఫరా చేస్తున్నాయని అన్నారు. ఆత్మనిర్భర్ భారత్' ఆలోచనతో, భారతదేశం తయారీకి ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారిందని, ఇక్కడ తమ ఉత్పత్తులను తయారు చేయడానికి ప్రపంచ కంపెనీలు విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎయిరోస్పేస్ కాంపోనెంట్స్ తయారీ మార్కెట్ %వి%2 బిలియన్లుగా ఉంది. 2030 నాటికి దీనిని %వి%4 బిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, మరియు ఈ లక్ష్యం దిశగా వేగంగా వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి చెందుతున్న ఎకోసిస్టమ్‌ను ఉపయోగించుకుని, ఎయిర్‌క్రాఫ్ట్‌లలోకి వెళ్లే మరిన్ని విడిభాగాలను తయారు చేయడానికి పెట్టుబడి అవకాశాలు ఉన్నాయన్నారు. పౌర మరియు రక్షణ కార్యకలాపాలలో డ్రోన్ పర్యావరణ వ్యవస్థ ఎంతో ముఖ్యమైందని, వ్యవసాయం, పారిశుద్ధ్యం, శాంతిభద్రతలు, నిర్మాణం, భూ నిర్వహణ వంటి అనేక రంగాలలో డ్రోన్‌ల ఉపయోగాలు ఉన్నట్లు చెప్పారు. డ్రోన్ మౌలిక సదుపాయాలలో చురుకుగా పెట్టుబడులు పెట్టాలని పెట్టుబడిదారులు చూస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్నూలులో 300 ఎకరాలలో రూ. 2,000 కోట్లకు పైగా పెట్టుబడిని ఆకర్షించే డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తోందని గుర్తు చేశారు. రాబోయే కాలంలో దేశీయ మరియు అంతర్జాతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని, భోగాపురం ఎయిర్‌పోర్ట్ మరియు కొత్త ఎయిర్‌లైన్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయ, దేశీయ కనెక్టివిటీని మరింత పెంచడానికి ఎయిర్‌లైన్స్‌తో చర్చిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఎయిర్‌లైన్ వచ్చే ఫిబ్రవరి నుండి మూడు ఎయిర్‌బస్‌లతో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తుందన్నారు. చిన్న ఎయిర్‌లైన్స్ కూడా ప్రస్తుతం టైర్-2 మరియు టైర్-3 నగరాల మధ్య అద్భుతంగా వ్యాపారం చేస్తున్నాయని, కొత్తగా ఎయిర్‌లైన్ ప్రారంభించాలనుకునే వారికి మంత్రిత్వ శాఖ తరఫున అన్ని విధాలా మద్దతు ఇస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అంతకుముందు సిఐఐ ఏపీ అండ్ ఫౌండర్ ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్ సిఈఓ మురళీకృష్ణ గన్నమణి, ఎయిర్ పోర్ట్స్ జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి.బి.ఎస్.రాజు పాల్గొని మాట్లాడారు.

# పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం

## : ఎంపీడీవో ప్రేమ్ సాగర్

**దుంబ్రిగూడ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యమని మండల ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆయా శాఖ అధికారులు విద్యార్థులతో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి అరకు పాడేరు ప్రధాన రహదారి మూడు రోడ్ల కూడలి వద్ద స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం తో పాటు అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని తద్వారా ప్రజలు అందరూ మంచి ఆరోగ్యంగా కలిగి ఉండాలని ప్రభుత్వం అవగాహన కల్పిస్తుంది అన్నారు. పాడైన ఎలక్ట్రానిక్ ,ప్లాస్టిక్ వ్యర్థాలను ఉంచకూడదని చెప్పారు. గ్రామంలో ఉన్న ప్రతి వీధిలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రంగా ఉంచినట్లయితే గ్రామస్తులు అంత పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వన్, ఎంఈఓ 2, ఆయా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ సీట్లకై దరఖాస్తుల ఆహ్వానం

**అరకులోయ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదవడానికి ఆసక్తికనపరిచే విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు అన్నారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీల నుంచి డిగ్రీకి సంబంధించిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. తమ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేయాలనుకునే విద్యార్థినులు దరఖాస్తులు పెట్టుకొని వివరాలు నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు.హిస్టరీలో 16 సీట్లు,పొలిటికల్ సైన్స్ లో 28, బీకాం జనరల్ లో 46, మ్యాథమెటిక్స్ లో 19,ఫిజిక్స్ లో 10 సీట్లు చొప్పున ఖాళీగా ఉన్నట్టు ఆయన వివరించారు. మరిన్ని వివరాలు తెలుసుకోగోరే విద్యార్థినీలు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు తెలిపారు.



# వైసీపీ కార్యకర్త మృతి

## : మాజీ ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**అరకులోయ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చురుకైన గిరిజన కార్యకర్త బాకా.అప్పలరాజు మృతి చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ శెట్టి.పాల్గుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మండలంలోని కొత్త భళ్ళుగుడ గ్రామానికి చెందిన కార్యకర్త గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.పార్టీ బలోపేతానికి, గిరిజనులకు విశేషంగా సేవలు అందించిన కార్యకర్త మరణ సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే హుటహుటీన మృతుడి స్వగ్రామానికి వెళ్లి కార్యకర్త పార్థివదేహం వద్ద పూలమాలలు వేసి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కార్యకర్త కుటుంబ సభ్యులను పరమార్శించి సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ శెట్టి.పాల్గుణ విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ కోసం ఉత్సాహంగా నిరంతరం పనిచేసే కార్యకర్త అప్పలరాజు మృతి చెందడం బాధాకరమన్నారు.కార్యకర్త మృతితో పార్టీకి తీరని లోటు ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు.వైయస్సార్ సిపి కార్యకర్త అప్పలరాజు మృతితో కొత్తభళ్ళుగుడలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# జామి గూడా పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేయాలి

**పెదబయలు, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని జామిగూడ పంచాయతీ కేంద్రం అభివృద్ధికి ఉపయోగించవలసిన పంచాయతీ నిధులు సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కుమ్మకై నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని పంచాయతీ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ముక్తకంఠంతో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చే సా మనిప్రకటనలో తెలిపారు.శనివారం విలేకరులకు అందించిన వివరాల మేరకు 2021 నుండి 2025 వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు . పంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగించకుండా ఫోర్జరీ సంతకాలతో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు పంచాయతీ కేంద్రంలో వివిధ గ్రామాలలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టకుండానే పనులు చేసినట్లు చూపించి నిధులు డ్రా చేసి స్వాహా చేశారని వారు పేర్కొన్నారు. పంచాయతీలో సిమెంట్ రోడ్లు వేయకుండానే వేసినట్లు చూపించి నిధులు డ్రా చేసి దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల విచారణ చేపట్టి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచు కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.



# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ఆత్మీయ వీడ్కోలు..



**విశాఖ సిటీ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లాలో సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ – 2025 కార్యక్ర మాలలో పాల్గొనేందుకు విచ్చే సిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు తిరుగు పయనంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. విశాఖ ఎయిర్ పోర్టులో జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, సుందరపు విజయకుమార్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు హాజరై ఆత్మీయ వీడ్కోలు పలిక్షారు.

## మంత్రి లోకేష్ ఆత్మీయ వీడ్కోలు..

సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ –2025 కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం శనివారం రాత్రి రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉండవల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లాకు తిరుగు పయనమయ్యారు.



# వాకర్స్ కు మెడిసి ఉచిత వైద్య పరీక్షలు



**ఆరిలోవ, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 నుండి 8 గంటల వరకు ఆరిలోవ ప్రెస్ క్లబ్ ఆవరణంలో మెడిసి హాస్పిటల్ యాజమాన్యం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడీసీ హాస్పిటల్ మేనేజర్ జి. రాంబాబు ఆధ్వర్యంలో ఎన్. సంతోష్, నర్సింగ్ డిపార్ట్మెంట్ సి.హెచ్. దేవి, మాధవి శిబిరం లో సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడీసీ హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందిస్తామని చెప్పారు. వారానికి ఒకసారి షుగరు, బిపి ప్రతి పరీక్షలు చేస్తామని, అలాగే 15 రోజులకు ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం 100మంది పైగా వైద్య పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమం లో హౌస్ కీపింగ్ హెచ్ ఓ డి రొయ్య ప్రశాంత్ కుమార్, అసోసియేషన్ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగులపల్లి రవికుమార్, సెంట్రింగ్ స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఈశ్వరరావు, మూర్తి, మరిశర్ల వెంకటరమణ, మావిడి రాజు, సూర్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత సాధనలో భవిష్యత్ పరిరక్షణ పై సదస్సు



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్శిటీ డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యం లో మహిళల భద్రత సాధనలో విశాఖపట్నం విజయాలను నిలబెట్టడం భవిష్యత్ పరిరక్షణ పరిపాలనకు మార్గదర్శకం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తో కలిసి ఉన్నత స్థాయి సదస్సును నిర్వహించనున్నామని డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఎ.పల్లవి తెలిపారు. ఈనెల 18 వ తేదీ న ఆంధ్రాయూనివర్శిటీ లో ఉన్న శ్రీ రామినేని కోదండరామయ్య సెమినార్ హాల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలేజీ ఆఫ్ లా ఎదురుగా ఉన్న ఈ భవనంలో సదస్సు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతుందన్నారు. చీఫ్ గెస్ట్ లు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజా, ఏయూ వీసీ ఆచార్య జి.పీ రాజశేఖర్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్ ఐఎఎస్, విశాఖ ఐఎఎస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ పట్నం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ శంకబ్రత బాగ్చి, తోపాటు తదితర అధికార్లు పాల్గొంటారన్నారు. ఈ సదస్సులో మహిళల భద్రత పై జాతీయ వార్షిక నివేదిక, సూచీ ఎన్ఎఆర్ఐ 2025 లో విశాఖపట్నం దేశ వ్యాప్తంగా మొదటి స్థానాన్ని సాధించడం మహిళల భద్రత, పట్టణ పరిపాలనకు ఒక జాతీయ ప్రమాణంగా నిలిచింది. ఈసదస్సు విశాఖపట్నం విజయయాన్ని పునరావృతం చేయదగిన విధాన ఆధారిత నమూనాగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా విధాన నిర్ణేతలు, పరిపాలకులు చట్ట అమలు సంస్థలు, విద్యావేత్తలు పట్టణ ప్రణాళిక నిపుణులు, కలిసి నగరం లో సాదించిన విజయాలను సంస్థాగ తీకరించడానికి అవసరమైన వ్యూహాలను చర్చించ నున్నారని తెలిపారు. చర్చించబడే ముఖ్యాంశాలు మహిళల భద్రతకు అనువైన పరిపాల నా వ్యవస్థలను సమూనాలను బలోపేతం చేడయం, ఆచరణ సాధ్యమైన, పునరావృతం చేయగల భద్రతా రూపొందిం చడం. వివిధ సంస్థలు పట్టణ యంత్రాంగాల్లో వేగవంతమైన అమలుకు మార్గాలు సూచించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సహాకారం తో ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సమాజానికి ఉపయుక్తంగా పనిచేయాలి




### –పరిశోధనల నాణ్యతలో రాజీ పడవద్దు

### –అంబేద్కర్ ఫౌండేషన్ మెంబర్ సెక్రటరీ అప్పారావు

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** సమాజ ఉపయుక్తంగా దేశవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ చైరీలు పనిచేయాలని అంబేద్కర్ ఫౌండేషన్ మెంబర్ సెక్రటరీ వి. అప్పారావు అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ చైర్ల ను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న మొట్టమొదటి జాతీయ సదస్సులో ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్ర సంగించారు. అంబేద్కర్ ఫౌండేషన్ సహకారంతో ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్, ఐఐఎం-ఏలోని అంబేద్కర్ చైర్ సౌజన్యంతో "డాక్టర్ అంటేడ్కర్ మరియు భారత రాజ్యాంగం న్యాయం, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి" అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెంటర్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రత్యక్షంగా సమాజంలో అనుబందం కలిగి ఉండ టం, సమాజ హితంగా పరిశోధనలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్ర మత్వాలు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. అట్టడుగు వర్గాలకు సంక్షేమం. చేయడం, వారి సాధికారతకు ఇవి పనిచేస్తున్నాయన్నారు. ఇటువంటి అంశాలపై అంబేద్కర్ చైర్లు దృష్టిసారించి, సమాజంలో అణగారిన వర్గాల ప్రగతికి దోహదపడే దిశగా పనిచేయాల అంబేద్కర్ ఫౌండేషన్ నూతన నియమావళిపై అవగాహన కల్పించారు. అదే విదంగా ఏఐ సాంకేతికత వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా సోషల్ సైన్సెస్ రంగాలలో పనిచేసే వారు ఏఐ టూల్స్ ను వినియోగించడం ఎంతో అవసరమన్నారు. వీటిపై త్వరలో ఒక ఆన్లైన్ శిక్షణ కార్యక్రమాన్ని రూపకల్పన చేయాలని ఏయూ అంటేద్కర్ చైర్ ప్రొఫెసరీ ఎం. జేమ్స్ స్టీఫెన్ ను కోరారు. ప్రతీ సంవత్సరం ఇటువంటి సదస్సును నిర్వహించాలని, పరిశోధనల్లో రాజీపడరాదని చెప్పారు. పరిశోధనల్లో నాణ్యతను పరిశీలిస్తామన్నారు. నిరంతరం తమ ప్రమాణాలను పెంపొందించుకునే దిశగా అంబేద్కర్ చైరీలు కృషి చేయాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం విజయవంతంగా రెండు రోజుల సదస్సును నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆచార్య ఎం. జెమ్స్ స్టీపసీను అభినందించారు. కార్యక్రమంలో అంటేడ్కర్ ఫౌండేషన్ డైరక్టర్ మనోజ్ తివారి, విడిఎం- ఇండియా ఆన్ ది మూవ్ (ఏసిజి) చైర్మన్ అజీత ఆచార్య తదితరులు పాల్గొన్నారు. అతిధులను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. సదస్సులో భాగంగా పరిశోధన పత్రాలను సమర్పించిన వారికీ సర్టిఫికెట్ స్స్ ప్రధానం చేశారు.

# తెలుగుదేశం 3వ వార్డు అధ్యక్షునిగా గొలగాని నరేంద్ర కుమార్

### – టిడిపి ప్రధాన కార్యదర్శిగా కనకల అప్పలనాయుడు





**భీమునిపట్నం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షుడిగా గొలగాని నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శిగా కనకల అప్పలనాయుడు, కోశాధికారి కంచర్ల కామేష్, కార్యనిర్వహక కార్యదర్శులుగా జలగడుగుల మురళి, కొల్లి చిన్నరమణ, రాజగిరి వెంకటరమణ కార్యదర్శులుగా అప్పికొండ నూకరాజు, వియ్యపు పోతురాజు, సీరపు మహేష్ రెడ్డి మరియు యూనిట్ బూత్ ఇన్చార్జిలు ప్రమాణ స్వీకార కార్యక్రమం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో సింహాచలం శ్రీ వరలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం పరిధిలో ప్రమాణ స్వీకార మహొత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జీవీఎంసీ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి తనను వార్డు అధ్యక్షులుగా నియమించి బాధ్యతలు అప్పగించినందుకు గాను ఆయన కృతజ్ఞతలు తెలుపుకుంటూ తనకు అప్పచెప్పిన బాధ్యతను శిరసావహిస్తూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి భవిష్యత్తు కార్యాచరణ పార్టీ విధివిధానాలు పట్ల విదేయడిగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా గాడు సన్యాసినాయుడు

**భీమునిపట్నం, నవంబర్ 15, మేజర్‌న్యూస్:** భీమునిపట్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు సన్యాసినాయుడు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా భీమునిపట్నం నియోజకవర్గం శాసనసభ్యులుగంటా శ్రీనివాసరావును ఆయన గృహంలో మర్యాద పూర్వముగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా గాడు సన్యాసి నాయుడుని శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. అనంతరం గాడు సన్యాసినాయుడు మాట్లాడుతూ అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీలో నేను ఉండడం చాలా అదృష్టంగా భావిస్తున్నానుఅని, నా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవి ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీకి నా జీవితం అంతా రుణపడి ఉంటానని,



ఇంతటి బాధ్యతను స్వీకరించడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడుకి నా యొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, తనకు వెన్నెముకగా నిలిచిన మూడోవార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన చెప్పారు.